ఉదయం

విజయవాడ
గురువారం
13—3—1975
THE ANDHRAPATRIKA
Regd. H / VI. NO. 49

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం 61
సంచిక 335
పుటలు : 6
వెల : 25 పైసలు



సెప్టెంబరు, అక్టోబరులలో పురపాలక సంఘాల ఎన్నికలు: మంత్రి శ్రీ సుబ్బారాయుడు వివరణ

"అఫ్‌కోర్స్ ఆడవేర్లతో చాలా రచన్లు చేశాననుకో కానీ విగ్గూ అదీ పెట్టుకొని రచయితుల సభకి వెళ్లాలంటే భయం వేసింది ఎందుకో!"

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 12 : వోటర్ల జాబితాలు ఈ మాసాంతానికి పూర్తి అయితే హైదరాబాద్ నగర పాలక సంఘం రాష్ట్రంలోని 80 పురపాలక సంఘాలకు సెప్టెంబరు అక్టోబరులలో ఎన్నికలు జరుపుతామని పురపాలక శాఖ మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు నేడు శాసన సభలో చెప్పారు.

శ్రీమతి ఈశ్వరీబాయ్(రిప) అడిగిన ప్రశ్నకు మంత్రి బదులుచెబుతూ యీ ఎన్నికలు గత డిశంబరులో జరిగి ఉండవలసిందని అయితే వోటర్ల జాబితాలలో నమోదు కోసం వేలాది దరఖాస్తులు వచ్చిన దృష్ట్యా ఎన్నికలు వాయిదావేయవలసి వచ్చిందని చెప్పారు. వాటి పరిష్కారానికి జాప్యం అయిందని అర్హత గలవారివోటు హక్కును త్రోసివేయజాలమని మంత్రి అన్నారు. శాసన సభ వోటర్ల జాబితాలే నగర పాలక సంఘానికి యితర పురపాలక సంఘాలకు వర్తిస్తాయని, ఎన్నికల కమిషనర్ నమరించిన వోటర్ల జాబితాను 30—6—75 న ప్రచురించాలని మంత్రి తెలిపారు.

ఇప్పుడు ఆ జాబితాలు యీ మాసాంతంలోగానే పూర్తి కావాలంటున్నారని అందువల్ల సెప్టెంబరు, అక్టోబరులలో ఎన్నికలు జరుపుతామని శ్రీ సుబ్బారాయుడు వివరించారు. పురపాలక సంఘం అధ్యక్ష పదవులకు ప్రత్యేక ఎన్నిక జరిపే ప్రసక్తి లేదని శ్రీ వంకా సత్యనారాయణ (కం) అనుబంధ ప్రశ్నకు మంత్రి జవాబిచ్చారు.

—:o:—

కాశ్మీర్ చరిత్రలో నూతనాధ్యాయం: ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 12 : కాశ్మీర్ పై ఒప్పందం సౌహార్దతకు ప్రతీక అని, ఈ ఒప్పందంతో జమ్మూ, కాశ్మీర్ చరిత్రలో నూతనాధ్యాయం ప్రారంభ మయిందని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు రాజ్యసభలో అన్నారు.

ఇది ఈ రాష్ట్రానికే కాక, మొత్తం దేశానికి ప్రయోజనకరి కాగలదన్న నమ్మకం తనకు కలదని ఆమె అన్నారు.

ఫిబ్రవరి 24 న జమ్మూ— కాశ్మీర్ పై సభలో చేసిన ప్రకటనకు సంబంధించి ఒక తీర్మానాన్ని శ్రీమతి గాంధి ప్రతిపాదిస్తూ ఈ ఒప్పందం కేవలం రాజకీయ పరమైనది మాత్రమే కాదన్నారు.

గత రెండు వారాల్లోను షేక్‌అబ్దుల్లాతో ఒప్పందాన్ని దేశంలోని అన్ని ప్రాంతాలవారు హర్షిస్తూ ప్రకటనలు చేశారని శ్రీమతి గాంధి అన్నారు.

ఈ దశలో ఈ ఒప్పందంపై తాము ఇంకేమీ చెప్ప బోవడం లేదని, చర్చలో ప్రస్తావనకు వచ్చే అంశాల కోసం వేచి వుండగలనని ఆమె అన్నారు. ఈ ఒప్పందాన్ని సభ ఆమోదించగలదన్న ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సభ్యులు ప్రధాని క్లుప్తంగా చేసిన ప్రసంగంపట్ల హర్షధ్వానాలు చేశారు.

కంట్రాక్టు పద్ధతిపై కార్మికుల నియామక విధానం రద్దు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 12: కాంట్రాక్ట్ పద్ధతిపై కార్మికులను నియమించే విధానాన్ని రద్దుచేయడానికి ప్రభుత్వం త్వరలో ఒక సంఘాన్ని నియమించనున్నదని కార్మిక శాఖ మంత్రి శ్రీ టి అంజయ్య నేడు శాసన సభలో చెప్పడంచారు

మంచిర్యాల సిమెంటు ఫ్యాక్టరీ కంట్రాక్టు కార్మికులు యిచ్చిన సమ్మె నోటీసుపై శ్రీ పి.హెచ్ కాశయ్య, శ్రీ కె. వి. కిషన్‌రావు, శ్రీ జి. ధర్మారెడ్డి తీసుకువచ్చిన సవరణ తీర్మానానికి సమాధానం మిస్తూ కంట్రాక్టు విధానాన్ని రద్దుచేయమని వేతనాలు పెంచమని సెలవు సౌకర్యాలు కావాలని కోరుతూ మంచిర్యాల ఆసోసియేషన్ సిమెంటు కంపెనీస్ సిమెంటు ఫ్యాక్టరీ కాంట్రాక్టు కార్మికుల సంఘం ఫిబ్రవరి 21న సమ్మె నోటీసు యిచ్చి వున్నదని సిమెంటు పరిశ్రమ ప్రజలకు ఉపయుక్తమైన పరిశ్రమ కనుక ఈ కోర్కెల గురించి కరీంనగర్ పారిశ్రామిక సంబంధాల అధికారి సామరస్యమైన పరిష్కారసాధనకు కృషి చేస్తున్నారని ఆయన నివేదిక యింకా రావలసి వున్నదని మంత్రి చెప్పారు.

—:o:—

రాజమండ్రి పేపరు మిల్లు కార్మికుల నిర్ణయం

రాజమండ్రి, మార్చి 12 : కమ్యూనిస్టు, మార్క్సిస్టు, ఐ ఎన్. టి. యు. సి. ఆధ్వర్యంలోగల రాజమండ్రి కాగితం మిల్లు పని వారల సంఘాల సంయుక్త కార్యనిర్వహణ సంఘం యాజమాన్యంలో సంప్రతింపులు విఫలమైతే మార్చి 17 నుండి సమ్మె చేయాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. కార్మిక మంత్రి ఈ సంప్రతింపుల ఏర్పాటు చేశారు.

—:o:—

మిగులు భూముల పంపిణీ : రాష్ట్రాలకు కేంద్రం ఆదేశం

న్యూఢిలి, మార్చి 12: మిగులు భూములను నిర్ణిత వ్యవధిలో పేదలకు పంపిణీ చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను కోరినట్లు నేడు రాజ్యసభలో పేర్కొనబడింది

శ్రీ ప్రకాశ్‌వీర్ శాస్త్రి ప్రశ్నకు సమాధానంగా వ్యవసాయ శాఖ ఉపమంత్రి శ్రీ ప్రభుదాస్ పటేల్ పై విషయాన్ని తెలియజేశారు.

చోగ్యాల్‌తో చర్చలకు సిక్కిం కాంగ్రెస్ విముఖత

గాంగ్‌టక్, మార్చి 12 : సిక్కిం చోగ్యాల్ సంప్రదింపులు జరిపే ప్రశ్నలేదని అధికార పార్టీ అయిన సిక్కిం కాంగ్రెసు స్పష్టం చేసింది.

గత ఆదివారంనాడు ఈ పార్టీ సమావేశమై పై విధంగా తీర్మానించింది.

ఏవేధా పరిష్కారానికి సంప్రతింపులు జరుపుదామని చోగ్యాల్ చేసిన ప్రతిపాదనను ఈ సమావేశం నిరాకరించింది.

చోగ్యాల్ పచ్చిమోసపు ఆలోచనతో ఈ ప్రతిపాదన చేశారని ఆయనతో సామరస్యానికి సిక్కిం ప్రజలు, వారి నాయకులు లొగడ ఎంతగా కృషి చేసినా ఫలితం లభించలేదని, పైగా ముఖ్యమంత్రిని హత్యచేయడానికి అనేక పర్యాయాలు జరిగాయని ఈసమావేశంలో పేర్కొన్నారు.

భారత్‌పై చైనా తిరిగి విష ప్రచారం

హాంకాంగ్, మార్చి 12 : కాశ్మీర్, సిక్కిం, నేపాల్‌ల పట్ల భారత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను చైనా నిశితంగా విమర్శిస్తూ ప్రకటనలు చేసింది.

కలకత్తాలో ప్రపంచ బేబిల్ టెన్నిస్ క్రీడోత్సవాలలో చైనా జట్టు పాల్గొని తిరిగి వెళ్లిన నెలరోజులలోనే భారత్‌కు వ్యతిరేకంగా ప్రచారం తిరిగి ప్రారంభమైంది.

చైనా మంత్రులు భారత్ భూభాగం మీదుగా ప్రయాణం చేసినప్పుడు ఉభయ దేశాల మధ్య మైత్రి గురించి మాట్లాడారు.

చైనా మంత్రుల ప్రకటనలు భారత ప్రజలకు ఉద్దేశించినవేగాని, ప్రభుత్వానికి కాదని కొందరు భావించినప్పటికీ, భారత్, చైనాల మధ్య సత్సంబంధాలకు ఈ ప్రకటనలు నాంది పలికినవని మరికొందరు వ్యాఖ్యానించారు.

సవచైనా వార్తాసంస్థ తాజాగా ప్రారంభించిన ఈ ప్రచారదాడి గురించి హాంకాంగ్‌లోని ప్రెంచి వార్తాసంస్థ సమాచారం పంపింది.

షేక్ అబ్దుల్లాతో కేంద్ర ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాన్ని, సిక్కిం పట్ల భారత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని చైనా విమర్శించింది.

నేపాల్ స్వాతంత్ర్యాన్ని, తాటస్థ్యాన్ని, విబంధ విధానాన్ని వమ్ము చేయడానికి భారత్ బెదరింపుదోరణిలో వ్యవహరిస్తున్నదని చైనా ఆరోపించింది.

సవచైనా వార్తాసంస్థ భారత ప్రభుత్వాన్ని గురించి 'దారిదోపిడీ ముఠా', 'గూండా తర్కం,' 'విస్తరణవాదులు,' 'మోసపువిత్తుగడలు', అనే పదాలతో వ్యాఖ్యలు చేసిందని ప్రెంచి వార్తాసంస్థ తెలిపింది.

భారత ప్రభుత్వం కాశ్మీర్‌ను రాజేసిందని, షేక్ అబ్దుల్లాకు, ఢిల్లీ ప్రభుత్వానికి మధ్య కుదిరిన ఒప్పందం, అంతరంగిక వ్యవహారమని వర్ణిస్తూ, భారత ప్రభుత్వ నాయకులు ప్రజలను మోసం చేస్తున్నారని, అంతే కాక తన విస్తరణ విధానానికి తొడ్పడని పొరుగు దేశాలలో బలప్రయోగ చర్యల ద్వారా జోక్యం చేసుకోడానికి భారత్ ఉద్యమించినదని చైనా ఆరోపించింది.

సిక్కిం కూడా భారత అంతరంగిక వ్యవహారంగానే భారత్ ప్రకటించినదని, ఇది దారి దోపిడీగాళ్ల వాదంతప్ప వేరు కాదని చైనా అన్నది.

నేపాల్‌కు చెందిన జాతీయ వ్యతిరేకతకు లకు భారత ప్రభుత్వం ఆశ్రయం ఇచ్చినదని, నేపాల్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్రోహ చర్యలు జరపడానికి వాకికి అన్ని విధాలసహాయ పడుతున్నదని, నేపాల్ ప్రభుత్వం తనకులోంగి పోకుండా స్వాతంత్ర్యాన్ని, తాటస్థ్యాన్నికాపాడుకుంటున్నందుకు భారత ప్రభుత్వం ద్వేషంతో ఈ చర్యలకు పూనుకున్నదనినవచైనా వార్తా సంస్థ ఆరోపించింది.

టిబెట్ తిరుగుబాటుదారులు భారత్‌లో పాంచి వున్నారని, టిబెట్‌లో విద్రోహ చర్యలు జరిపేందుకు భారత ప్రభుత్వం వీరికి సహాయ పడుతున్నదని కూడా చైనా తెలిపింది.

రైతుల పరపతి అవసరాలు తీర్చడానికి ప్రత్యేకసంస్థ ఏర్పాటు : పయి బృందం సిఫారసులకు కేంద్రం ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 12 : వ్యవసాయదారుల పరపతి అవసరాలను తీర్చడానికి స్వయంపోషక మయిన, చక్కగా నిర్వహించబడే ఒక సంస్థ ఏర్పాటు అవసరమని ఉన్నతస్థాయీ బృందం యిటీవలచేసిన సిఫారసులను ప్రభుత్వం ఆమోదించింది.

వ్యవసాయశాఖ సహాయమంత్రి శ్రీ ఎ. పి. షిండే నేడురాజ్యసభలో ఈ విషయాన్ని తెలియజేస్తూ, గ్రామీణ ప్రాంతాలలో స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక పరపతి అవసరాలను తీర్చడానికి తగు వ్యవస్థ స్వరూపాన్ని సూచించడం కోసం పరిశ్రమల శాఖమంత్రి శ్రీ టి. ఎ. పయి నాయకత్వాన ప్రభుత్వం ఒక బృందాన్ని ఏర్పాటు చేసినదని అన్నారు.

రైతులకు పరపతి సహాయాన్ని అందజేయడానికే కాకుండా, పనిముట్ల సళరా ఏర్పాట్లను చేయడానికి సాంకేతిక సేవలను లభించేయడానికి, డిపాజిట్లను సేకరించడానికి స్వయంపోషకమయిన, చక్కగా నిర్వహించబడే ఒక సంస్థ ఏర్పాటుఅవసరమని ఈ బృందం అభిప్రాయపడినదని ఆయన చెప్పారు.

విమానాల ద్వారా మందు చల్లే పథకాలకు సబ్సిడీ

ఆవ పంటపై విమానాల ద్వారా మందులు చల్లడానికి అయ్యే ఖర్చు విషయంలోను, ఈ కార్యక్రమంలో వినియోగించే మందులకుఅయ్యే ఖర్చు విషయంలోను ప్రభుత్వం యిస్తున్న సబ్సిడిని 1973—74 నుంచి 50 శాతానికి తగ్గించివేసినట్లు శ్రీ షిండే తెలిపారు.

ప్రస్తుతం ఈ పంటల విషయంలో విమానాల ద్వారా మందు చల్లడానికి అయ్యే ఖర్చులో 50 శాతాన్ని, మందుల ఖర్చులో25 శాతాన్ని సబ్సిడీగా యస్తున్నట్లు ఆయనచెప్పారు.

ప్రత్తి, జనుము, మొదలయిన పంటలకు సంబంధించి ఈ సబ్సిడీ పథకాన్ని అయితవ ప్రణాళిక కాలంలో ఉపసంహరించివేశామని ఆయన అన్నారు.

అమెరికా నుంచి 50 లక్షల టన్నులగోధుమలకొనుగోలు

వాషింగ్‌టన్, మార్చి 12 : భారతదేశం ఈ ఏడాది అమెరికానుంచి కొనుగోలుచేసే గోధుమల పరిమాణం 50 లక్షల టన్నులకు మించగలదని అధికారికంగా తెలిసింది. వీటి విలువ 76 కోట్ల డాలర్లు వుంటుంది. ఈ మొత్తాన్ని అంతటినీ భారతదేశం ఎప్పటికప్పుడు చెల్లించివేస్తున్నది.

ప్రయివేట్ అమెరికన్ ఆహారధాన్యాల వ్యాపారులలో కుదుర్చుకొన్న కాంట్రాక్టులను, చైనా, రష్యాలు ఆకస్మికంగా రద్దుచేసుకొనడంతో, డబ్బు చెల్లించి పెద్దఎత్తున అమెరికన్ గోధుమలను కొనుగోలు చేస్తున్న దేశాలలో భారతదేశం యిప్పుడు మొదటిదయింది.

పి. ఎల్. 480 పథకం క్రింద అమెరికన్ గోధుమలను చవకగా భారతదేశం సంపాదిస్తున్నదంటూ అమెరికన్ పత్రికలు చేసిన ప్రచారం ప్రభావం యిప్పుడు ఈ కొనుగోళ్ళవల్ల తగ్గిపోతోంది. జూన్ 30 తో ముగిసే ఆర్థిక సంవత్సరంలో వాణిజ్య స్థాయిలో ఎక్కువ గోధుమలను కొనుగోలు చేసింది భారతదేశమే కాగలదని అమెరికా వ్యవసాయశాఖ తన నివేదికలో పేర్కొన్నది.

షిండే వివరణ

న్యూఢిల్లీ, మార్చి 12 : భారతదేశం ఇంతవరకు 14.88 లక్షల టన్నుల గోధుమలను అమెరికానుంచి కొనుగోలు చేసిందని, టన్నుకు 140నుంచి 150 డాలర్ల వరకు చెల్లించినదని కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శ్రీ షిండే మొన్న లోక్‌సభలో తెలియజేశారు.

1975లో ఎంత గోధుమను కొనుగోలు చేసేది యిప్పుడే చెప్పడం కష్టమని ఆయన అన్నారు.

సర్వసేవాసంఘ్ కార్యవర్గం, ఇతర కమిటీలనుంచి జయప్రకాశ్ రాజీనామా

పాట్నా, (వార్తా), మార్చి 12: సర్వసేవా సంఘం కార్యవర్గం ఇతర కమిటీల నుంచి తాను రాజీనామా చేస్తున్నానని, కాని సర్వసేవా సంఘ సాధారణ సభ్యునిగా కొనసాగగలనని శ్రీ జయప్రకాశ్ నారాయన్ నేడు ప్రకటించారు.

బీహార్ శాసనసభకు ఎన్నికలు జరిగినపుడు సర్వసేవా సంఘ సభ్యులు ఆ ఎన్నికలలో పని చేయగూరితే, సంఘ కార్యకలాపాలనుంచి సెలవు తీసుకోవాలని ఆచార్య వినోబాభావే చేసిన సూచనతో తాను ఏకీభవిస్తున్నానని, అందుచేత తాను "ఈ సెలవు" తీసుకుంటున్నానని శ్రీ జయప్రకాశ్ సర్వసేవా సంఘ సాధారణ మండలి సమావేశంలో చెప్పారు.

తాను సర్వసేవా సంఘానికు చెందిన వివిధ కమిటీలను రాజీనామా చేసినప్పటికీ కాంగ్రెస్‌లో నాలుగణాల సభ్యత్వాన్ని సాలిన "లోక్‌సేవక్" గా సర్వసేవా సంఘ సభ్యత్వాన్ని కొనసాగించగలనని ఆయన అన్నారు.

గంటపేపు ప్రసంగించిన శ్రీ జయప్రకాశ్ తాను ఇక మీదట సర్వసేవా సంఘానికు చెందిన ఏ కార్యక్రమంలోను పాల్గొనబోనని ప్రకటించారు. తన చర్య వల్ల సంఘ సభ్యునిగా తాను స్వీకరించిన ప్రమాణాలు వేటినీ ఉల్లంఘించలేదని, ఇంతవరకు ఏ ఎన్నికలోను పాల్గొనలేదని, భవిష్యత్తులో ఎన్నికలు పట్ల కూడా తనకు ఆసక్తి లేదని ఆయన అన్నారు.

ప్రస్తుతం ఎన్నికల సమస్యను సంఘర్ష సమితి పై ప్రభావమంత్రి బలవంతంగా రుద్దారని ఆయన అన్నారు.

బీహార్‌లో జరగనున్నది ఎన్నికలు కాక, "జనవ్యాప్త సేకరణ" అని శ్రీ జయప్రకాశ్ అన్నారు. అధికార పక్షం సంఘర్ష సమితిలో ఏది కావాలో ఎన్నుకొనవలసిందిగా వోటర్లను కోరడం జరుగుతుందన్నారు.

గత డిసెంబర్ 25 నుంచి ఆచార్య వినోబాభావే ఒక ఏడాది పాటు మౌనవ్రతం అవలంబించి వున్నందువల్ల బీహార్ సమస్యను ఎన్నికల్లో పరిష్కరించుకొనవలసిందిగా ప్రధాని చేసిన సవాలును తాను ఏ పరిస్థితులలో స్వీకరించవలసి వచ్చినదీ, వినోబాజీకి తాను వివరించలేక పోతున్నట్లు శ్రీ నారాయన్ చెప్పారు.

సైగాన్‌కు ఉత్తరంగా 3 జిల్లాలు వియత్కాంగ్ దళాలవశం : దానాంగ్ స్థావరంపై దాడులు

సైగాన్, మార్చి 12: దక్షిణ వియత్నాంలోని బాన్‌మిథట్ పట్టణంలో భీషణ పోరాటం జరుగుతున్నది. వియత్కాంగ్ దళాలు పట్టణంలో ప్రవేశించాయి. సైగాన్ ప్రభుత్వ విమానాలు బాంబింగు జరుపుతున్నవి.

ఉత్తర ప్రాంతంలో కూడా పరిస్థితి తీవ్రమైంది.

గత రెండు రోజుల పాటు తీవ్ర స్థాయిలో పోరు జరిగిన తర్వాత దానాంగ్‌కు 65 కిలోమీటర్ల దూరంలో గల టయెన్‌పువాక్ పట్టణాన్ని హుడక్ పట్టణాన్ని వియత్కాంగ్ దళాలు స్వాధీన పరుచుకున్నవి.

దానాంగ్ సైనిక స్థావరం పై ప్రస్తుతం తుపాకీ దాడి జరుగుతున్నది.

సైగాన్‌కు సమీపంలో గల ట్రిటామ్ అనే జిల్లా ముఖ్య పట్టణంలో కూడా వియత్కాంగ్ దళాలు ప్రవేశించాయి టాంకులు కూడా ప్రవేశించాయి.

గత జనవరిలో పువోకేలాంగ్ రాష్ట్రాన్ని వియత్కాంగ్ దళాలు స్వాధీన పరుచుకున్నవి ఇప్పుడు క్వాంగ్‌డక్ రాష్ట్రంలోని ముఖ్య పట్టణం డక్‌లావ్‌ను, మరి రెండు చిన్న పట్టణాలను కూడా స్వాధీనపరుచుకున్నవి

ఇంతే గాక వంగోక జిల్లా కేంద్రమైన రియెన్‌డక్ లో పరిస్థితి పట్టి సైగాన్ సైనిక అధికారులు ఆందోళన ప్రకటించారు ఈ పట్టణంలో కూడా వియత్కాంగ్‌దళాలు ప్రవేశించాయి.

సైగాన్‌కు ఉత్తరాన గల మూడు జిల్లాలను వియత్కాంగ్ దళాలు గత రెండు మాసాలుగా జరిపిన దాడులలో స్వాధీనపరుచుకున్నవని సైగాన్ సైనిక ప్రధాన కార్యాలయం నిన్న ప్రకటించింది

కంబోడియా పరిస్థితి

కంబోడియాకు అదనంగా సైనిక సహాయం చేయడానికి అమెరికా అధ్యక్షుని మధ్యలు దారులలో ముఖ్యుడైన సెనెటర్ హోగ్‌స్కాట్ తన వ్యతిరేకతను ప్రకటించారు.

హ్యూబర్ట్ హంఫ్రీ సహా పెక్కు మంది సెనెటర్లు పోర్డ్ ప్రతిపాదనలను ఇదివరకే వ్యతిరేకించారు.

కంబోడియాలో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణకు ప్రయత్నాలు జరుగుతున్నవి.

—:o:—

బర్మాతీర సముద్రంలో ఆర్థిక మండలం

రంగూన్, మార్చి 12 : బర్మా తన తీరం నుంచి 200 మైళ్ల పర్యంతంగల ప్రాంతాన్ని తన ఆర్థికమండలంగా త్వరలో ప్రకటించగలదని బర్మా ప్రధాని సీయిన్‌విన్ నిన్న ఇక్కడ చెప్పారు.

పీపుల్స్ కాంగ్రెసు సమావేశంలో ఆయన మాట్లాడుతూ దీనికి సంబంధించిన బిల్లు త్వరలో సభముందుకు రాగలదని తెలిపారు.

సముద్ర గర్భంలో చమురు అన్వేషణను ప్రయత్నాలు జరుగుతున్నవని, అందువేత 'బారత్' బంగ్లాదేశ్‌లతో ఆర్థిక మండలాల సరిహద్దుల గుర్తింపుపై సంప్రతింపులు జరుపుతున్నామని బర్మా ప్రధాని పేర్కొన్నారు.

ఖనిజాలు. లోహాల సంస్థ అధీనంలో రూ. 130 కోట్ల విదేశీ లోహాల నిల్వలు

న్యూఢిల్లీ, మార్చి 12: ప్రభుత్వ యాజమాన్యంలోని ఖనిజాలు, లోహాల వాణిజ్యసంస్థ వద్ద యిప్పుడు 130 కోట్ల రూపాయలు విలువయిన విదేశీ లోహాల నిల్వలు పేరుకొనిపోయి వున్నాయి. నాలుగేండ్ల క్రితం అత్యవసర లోహాలకొరతను మిన్నంటే ధరల పెడదను ఎదుర్కొన్న భారత దేశం ఈ నాడు దిగుమతి చేసుకొన్న లోహాల నిల్వల సమస్యతో సతమతమవుతోంది. రాగా భారతదేశంనుంచి ఇనుపఖనిజాన్ని దిగుమతి చేసుకొనే దేశాలవారు బట్టాడా చేసుకొనేవరకు పరిమాణాన్ని బాగా తగ్గించి వేశారు.

అంతర్జాతీయ లోహాల విపణిలో మాంద్యం ఏర్పడడమే యిందుకు కారణమని తెలిసింది.

వాణిజ్య శాఖమంత్రి ప్రొఫెసర్ డి. పి. చట్టోపాధ్యాయ నేడు లోక్‌సభలో ఒక సారాంశ తీర్మానానికి సమాధానంగా పై విషయాలు చెప్పారు.

ప్రస్తుత పరిస్థితిని ఎదుర్కొనడంకోసం సదేశాలనుంచి ఇనుమేతర లోహాలు, ఉక్కుకు అత్యధికమొత్తంలో కొనుగోలు చేసే పద్ధతిని నిలిపివేసినట్లు ఆయన ప్రకటించారు. దీర్ఘకాలిక ఒప్పందాల క్రింద తెప్పించుకొనే సరుకు విషయంలో కాల పరిమితిని పొడిగిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇదే సమయంలో దేశీయ వినియోగదారులకు సరఫరా చేసే ఇనుమేతర లోహాల ధరలను తగ్గించామని వాయిదాల పద్ధతి మీద చెల్లించే సరుపాయాన్ని కల్పించామని, దీనివల్ల వున్న నుండి సరుకు త్వరగా విడుదల కావడానికి వీలవుతుందని ఆయన అన్నారు.

అంతర్జాతీయ లోహాల విపణిలో మందగమన

ప్యాపలి గ్రామ పంచాయతి

వేలము ప్రకటన

Roc No 175 A. Dated 5-3-75

కర్నూలుజిల్లా ప్యాపలి గ్రామ పంచాయితికి చెందిన ఈ క్రింద కనపరచిన గుత్తలను 1975—76 సంవత్సరమునకు 17—3—1975 వ తేది సోమవారము సాయంత్రము 3 గంటల నుండి పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచేగాని లేక వారి అనుమతిపొందిన వారిచేగాని బహిరంగ వేలము వేయబడును. వేలమునందు పాల్గొన దలచినవారు ఆస్తి సొల్వెన్సీ సర్టిఫికెటు డిప్యూటీ తహసీల్దారు నుండిగాని, గ్రామమునసబు, కరణాల నుండిగాని పొంది హాజరుపరచి ధరావత్తు సొమ్ము చెల్లించి వేలములో పాల్గొనవలెను. ఇందుకు సంబంధించిన వివరములు ఆఫీసు పనివేళలు కాలమందు తెలిసికొన వచ్చును.

వ.నెం.	గుత్తుల వివరములు		ధరావత్తు
1.	హోలు సంత మార్కెటు (పశువుల)	.....	రు. 500—00
2.	దిన మార్కెటు (బండ్లమెట్ల)	.....	రు. 200—00
3.	బస్సుస్టాండు	.....	రు. 100—00
4.	కమేలా	....	రు. 100—00
5.	పశువుల సంతలో పేడ	.....	రు. 50—00
6.	కుంటలో నందు మట్టి	.....	రు. 50—00

(సం.) జి. సిహెచ్. బాల అంకిరెడ్డి,
కార్యనిర్వహణ అధికారి, ప్యాపలి.

ఆంధ్రప్రదేశ్, మరియు మద్రాసు ప్రజల మిలుపు ననుసరించి రాక!

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ

వైద్య వాచస్పతిని

ఈక్రింది కేంద్రములలో సంప్రదించండి

విజయవాడ : మార్చి 13: ఉ. 8.00 నుండి మ. 1 గం. సా. 4 నుండి రాత్రి 7.00 గం.లు, వెల్‌కమ్‌హోటల్, సుమతి బిల్డింగ్స్, గాంధినగర్, ఫోన్: 73286

తెనాలి : మార్చి 14: ఉ. 8.00నుండి సా. 6 గం.లు రత్నం లాడ్జింగ్, గాంధిచౌక్ సమీపం, ఫోన్: 286.

గుంటూరు : మార్చి 15 : ఉ. 8.00 నుండి సా. 6 గం. లు ఉడిపి శ్రీకృష్ణభవన్, స్టేషన్‌రోడ్, ఫోన్ : 21881.

ఒంగోలు : మార్చి 16 : ఉ. 8.00 నుండి సా. 5గం. హోటల్ అభిలాష్, జి.టి.రోడ్

నెల్లూరు : మార్చి 17: ఉ. 8.00 నుండి సా. 5 గం. శ్రీ కోమల లాడ్జి, జొన్నలగడ్డ వారి వీధి, ట్రంక్‌రోడ్, ఫోన్: 376.

తిరుపతి : మార్చి 18: ఉ. 8.00 నుండి సా. 5 గం. బాలాజీలాడ్జి, ఫోన్ : 304.

మదనపల్లి : మార్చి 19: ఉ. 8.00 నుండి సా. 5 గం. జ్యోతిలాడ్జి, సి.టి.ఎం. రోడ్, ఫోన్ : 80.

అనంతపూరు : మార్చి20:ఉ.8.00నుండిసా.5గం.బాలాజీలాడ్జి,సుభాష్‌రోడ్, ఫోన్:710

కర్నూలు : మార్చి 21 : ఉ. 8.00 నుండి సా. 6 గం. ఉడ్‌లాండ్స్‌హోటల్ ఫోన్220

నంద్యాల : మార్చి 22: ఉ. 8.00 నుండి సా. 5 గం. హోటల్ శోభా, ఫోన్210.

కడప : మార్చి 23 :ఉ. 8.00 నుండి సా. 5 గం. హోటల్ వ్రతావ్, రైల్వేస్టేషన్ రోడ్, ఫోన్: 711.

చిత్తూరు : మార్చి 24: ఉ. 8.00 నుండి సా. 5 గం. ఎం.ఎస్.ఆర్. లాడ్జి, హైరోడ్ ఫోన్: 492.

మద్రాసు : మార్చి 25, 26 : ఉ. 8.00 నుండి మ. 1 గం. సా. 4 గం. నుండి, రాత్రి 7.00 గం. ఉడ్‌లాండ్స్‌హోటల్, ఎడ్వర్డ్ యిలియెట్స్ రోడ్ మైలాపూరు, ఫోన్ : 83111.

ప్రతి నిముషము ఆలస్యం గాకుండ వీరు నిర్ణయించిన ప్రదేశములలో ప్రయాణము చేయుదురు.

పై కార్యక్రమాన్ని గుర్తించుకొని వీరి నిపుణతగల వైద్యసలహా పొందండి.

★ గుండె జబ్బులు ★ భగందరము ★ కీళ్లవాతము ★ వరముల దవుర్బల్యము ★ మూర్ఛ ★ ఉబ్బసము ★ జీర్ణాశయ వ్యాధులు ★ చక్కెర వ్యాధి ★ మూలవ్యాధులు ★ విషరక్తములు ★ చర్మవ్యాధులు ★ పక్షవాతములు ఇతర దీర్ఘవ్యాధులకు సంప్రదించండి

KALPA PHARMACY
Navaratna Chowk. JULLUNDUR CITY (Punjab)

KP-1 2F

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పశుసంవర్ధక శాఖ

సూపరింటెండెంటు గవర్నమెంటు డైరీఫారం, విశాఖపట్నం

టెండరు నోటీసు

1975—76 (1—4—75 నుండి 31—3—76 వరకు) పశువుల కోళ్ళ ఆహారము కొరకై గవర్నమెంటు డైరీఫారం విశాఖపట్నం పౌల్ట్రీ మార్కటింగ్ సెంటరు, సెంట్రల్ లైజ్డ్ సెమన్ కలక్షను సెంటరు, రీజనల్ పౌల్ట్రీ డెమాన్‌స్ట్రేషను అండ్ రిసెర్చిఫారం, విశాఖపట్నం, గవర్నమెంటు లైన్‌స్టాక్ ఫారము, చింతపల్లి ఈ దిగువ తెలియపరచబడిన పశువుల కోళ్ళ ఆహారము సప్లయి చేయుటకుగాను సూపరింటెండెంటు గవర్నమెంటు డైరీఫారం విశాఖపట్నం వారిచే సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

వ.నెం.	వివరములు	కావలసిన పశువుల కోళ్ళ ఆహారము (సుమారు పెట్రిక్ టన్నులలో.)
1.	మొక్కజొన్నలు	323
2.	పచ్చ లేక తెల్ల జొన్నలు	253
3.	గంటెలు	30
4.	వేరుశనగపిండి	330
5.	నూని తీసిన వేరుశనగపిండి	45
6.	నువ్వుల పిండి	40
7.	పరిశల పిండి	60
8.	గుగ్గిలముపొడి	30
9.	కాపీకేక్ పొడుము	20
10.	తవుడు	200
11.	నూనితీసిన తవుడు	350
12.	గోధుమతవుడు	58
13.	మాంసపు పొడి	1
14.	చేపల పొడి	61
15.	క్రస్టెపెండలము పిప్పిపొడి (మొగటిరకము)	80
16.	ఉప్పు	84
17.	ఎండుపరిగడ్డి	200

టెండరు ఫారము మరియు కండిషనులు రెండు ఫారముల సెట్టు రు. 5.21 (అక్షరాల అయిదు రూపాయల ఇరువది ఒక పైసలు మాత్రము) చెల్లించి సూపరింటెండెంటు, గవర్నమెంటుడైరీఫారం, విశాఖపట్నంవారి కార్యాలయమునుండి పొందవచ్చును. సీలువేసిన టెండర్లు తీసికొనుటకు ఆఖరు తేది 25—3—75 సాయంత్రము గం. 3.00ల వరకు తిరిగి అదేరోజు సాయంత్రము గం. 3—30 నికు టెండర్లు తెరువబడును.

టెండరు ఫారములు మార్చుకొనుటకు వీలులేదు. టెండరు పంపేటు కవరుపై "1975—76. సం.నకు పశువుల మరియు కోళ్ళ ఆహారము సప్లయి చేయుటకుకోరకు టెండరు"అని వ్రాయవలయును.

తే: 25—3—75ది, సాయంత్రము గం. 3—00ల తరువాత వచ్చిన టెండర్లు తీసుకొనబడవు.

(సం.) సి. గాంధీదాస్,
సూపరింటెండెంటు,
గవర్నమెంటు డైరీ ఫారం,
విశాఖపట్నం—10.

దక్షిణ మధ్య రైల్వే

విజయవాడ ఏరియాలో ఆక్సిలరీ రోడ్ సర్వీసు పనులకుగాను టెండరు

విజయవాడ రీ పాకింగ్ షెడ్డు తారాపేట మరియు నిండాపేట గిడ్డంగు షెడ్డు, రాడేపల్లి ట్రాన్సషిప్ షెడ్డు వీటి మధ్య ఇరువైపులకు "స్మాల్" కన్‌స్ట్రక్షన్‌ను మోటారు వాహనాల ద్వారా సరఫరా చేయుటకు ఆక్సిలరీ రోడ్డు సర్వీసులను నిర్మించుటకు ఈ క్రింది సంతకపుదారునిచే తేది 17—3—75 మధ్యాహ్నం 12—00 గంటల వరకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

టెండరు షరతులతో కూడి ఉన్నటువంటి టెండర్లను నిర్ణయించిన నిర్ణీత టెండరు దరఖాస్తులు (మార్చుటకు వీలు లేకుండ) మరియు విజయము పొందిన టెండరుదారునిచే ఒసంగబడిన అగ్రిమెంటు సహేతుకమైన దరఖాస్తులు ఈ క్రింది సంతకపుదారుని కార్యాలయములో అన్ని పనివేళలు రోజులలో తే. 10—3—75 వరకు ఉ. 10.00 గం. నుండి సా. 5.00 గంటల వరకు రు. 5 (తిరిగి ఇవ్వబడని) స్వయంగా చెల్లించిగాని లేక విజయవాడలోని ఈ రైల్వే యొక్క డివిజినల్ కాషియర్ (పే)కు సమర్పించి అర్డరు ద్వారా పంపు రసీదును జతపరచుట ద్వారా గాని అమ్మకమునకు సిద్ధముగా నుండును.

ఇంకను ఏమైన వివరములు కావలసినవారు ఈ క్రింది సంతకపుదారుని కార్యాలయంలో తెలుసుకొనవచ్చును.

(అధికార పూర్వకముగా)
డివిజనల్ సూపరింటెండెంటు.

pub 385/74—75 వి జ య వా డ.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటి బోర్డు

రామగుండం థర్మల్ స్కీము సర్కిలు, రామగుండం

టెండరు నోటీసు నెం. III/1975—76

Grams : RAMASHAKTHI. Phone No. 24.

గోదావరి ఇనిలందు బొగ్గు గనులనుండి రామగూడెం పవర్‌హౌస్ ఆవరణములో "ఎ" అండ్ "బి" పవర్‌హౌస్ వరకు బొగ్గు నిలువ చేయుటకు సీలువేసిన టెండర్లు ట్రిప్లికేటులో తేది 25—3—75 సం. సా. 4—00 గంటలలోగా సూపరింటెండింగ్ ఇంజనీరు, ఆర్. టి. ఎస్. రామగుండము, కరీంనగర్ జిల్లాకు చేరునట్లు పంపవలయును.

తేది 15—3—75 నుండి 24—3—75 లోగా ఆఫీసువనివేళల వేళలయందు ప్రతి ఒక్క స్పెసిఫికేషను కు రు. 10—50 ది చీఫ్ అకవుంటెంట్, ఆర్. టి. ఎస్. రామగుండం వారి ఖాతాకు చెందునట్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, పెద్దపల్లి బ్రాంచికి ఏ షెడ్యూల్డు బ్యాంకులోనైన అర్డరు డిమాండు డ్రాఫ్టు రూపములో చెల్లించి స్పెసిఫికేషనులు కాపీలు పొందవచ్చును. చెల్లించిన స్పెసిఫికేషను ఖరీదు యెట్టి పరిస్థితిలో తిరిగి వాపసు యివ్వబడదు.

స్పెసిఫికేషను ఖరీదును అర్డరు డిమాండు రూపములో మాత్రమే చెల్లించవలయును. ఇతర విధములైన చెల్లింపులు నిరాకరించబడును.

ఏ విధమైన పోస్టల్ జాప్యములకు డిపార్టుమెంటువారికి యెట్టి బాధ్యత లేదు. ఏ కారణము తెలుపకుండగనే ఏ ఒక్క టెండరునైనను లేక అన్ని టెండర్లను అంగీకరించుటకు లేక తిరస్కరించుటకుగాని లేక స్పెసిఫికేషనులో గుర్తింపబడిన పరిమాణమును తగ్గించుటకుగాని లేక హెచ్చించుటకుగాని డిపార్టుమెంటుదే తుది నిర్ణయము.

తంతి ద్వారా వచ్చు అర్డరులు అంగీకరించబడవు.

తేది 25—3—75 సా. 4—00 గంటలకు ఈ క్రింది సంతకపుదారుని కార్యాలయములో టెండరుదారుల సమక్షములోగాని వారిచే అనుమతి పొందిన ప్రతినిధులు హాజరగుటకు కోరునటువంటి వారి యెదుట టెండర్లు తెరువబడును.

సూపరింటెండింగ్ ఇంజినీర్,
ఆర్. టి. ఎస్. రామగుండం.

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

నెం. 2 / యుబియల్ / 4 3-1975 యొక్క కోల్ యూషెన్

ఈ క్రింది పనులకు ప్రత్యేకమయిన సీలువేయబడిన టెండర్లు 25—3—75 సాయంత్రం 3 గం. ల వరకు ఆహ్వానించబడుతున్నవి. వానిని అదే రోజు సాయంత్రం 3—30 ని. లకు తెరచెదరు.

పని పేరు : యూష్ పిట్/ యూష్ ట్రేడు మరియు ఆవరణలోని అన్ని మార్గముల పైన గుర్తించబడిన నిప్పు వదలు స్థలములనుండి నేరుగా బొగ్గు బూడిదను తీసివేయుటకు, 12 మి. మీ. ఆపైన పరిమాణములోగల బొగ్గు కణికలను ఏరుటకూ, నిర్ణయించబడు కణిక బుట్టలను సరఫరా చేయుటకు గడక్—సోలాపూర్ (మీ. గే.), గడగ్—గుంతకల్, గుంతకల్—దోణాచలం, హెూస్పేట—కొత్తూరు, రామ్‌ఘడ్— స్వామిహల్లి బళ్లారి—రాయదుర్గం మధ్య గల అన్ని సెక్షన్‌లలోని లోకో ఆవరణలో నిర్ణీత స్థలములో కుప్పగా చేయబడిన శేష బూడిదతో సహా శేషపు బొగ్గు బూడిదను 1—4—75నుండి 31—3—76 వరకు కొనుటకు.

2. సెక్షనులు, ప్రతి సెక్షనుకి కట్టవలసిన ధరావత్తు సొమ్ము, సరఫరా చేయవలసిన కణిక బుట్టల సంఖ్య, కాంట్రాక్టులు చేర్పబడిన సుమారు పరిమాణములు, కాంట్రాక్టు స్వభావము వగయిరా వివరములు ప్రతి స్టేషన్ నోటీసు బోర్డు పైన ప్రకటించబడిన వివరమై టెండరు నోటీసు నుండి మరియు ద. మ. రైల్వే యొక్క హుబ్లీ డివిజనుకు చెందిన పి. డబ్ల్యు. ఇన్‌స్పెక్టర్లు, ఇన్‌స్పెక్టర్లు ఆఫ్ వర్క్సు, అసిస్టెంట్ ఇంజనీర్లు, డివిజనల్ సూపరింటెండెంట్ (వర్క్సు) కార్యాలయములో కూడా ఆఫీసు పనివేయు కాలములో పనివేయు రోజులలో సమాచారము ఉంచబడుటచే చూడవచ్చును.

టెండరు దరఖాస్తులు 22—3—75 తేదీన సాయంత్రం 5 గంటల వరకు డివిజనల్ సూపరింటెండెంట్, వర్క్సు, దక్షిణ మధ్య రైల్వే, హుబ్లీ వారి నుండి పొందవచ్చును. టెండరు దరఖాస్తుల ఖరీదును డివిజనల్ క్యాషియర్ (పే), దక్షిణ మధ్య రైల్వే వారికి గాని, లేక దక్షిణ మధ్య రైల్వేలోని ఏ స్టేషను మాస్టరునకుగాని చెల్లించి, రశీదును ఈ క్రింది సంతకదారునికి పంపవలెను. ఈ సొమ్ము తిరిగి వాపసు యివ్వబడదు.

డివిజనల్ సూపరింటెండెంట్, [పనులు]
హు బ్లి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పి. డబ్ల్యు. డి. రహదారులు - భవనముల శాఖ

1975—76 సం. రేవుల వేలంపాట రీ సేలు నోటీసు

(కాకినాడ డివిజను)

కాకినాడ రహదారులు—భవనములుశాఖ భాగములో చేరియున్న యీ దిగువ చెప్పబడిన రేవులను షెడ్యూలులో నిర్ణయించిన సంవత్సరమునకు నడుపుకొనేహక్కు ఆయా స్థలములకెదురుగ గుర్తించబడిన ఆయాతేదీలలో (మద్రాసు కెనాల్ మరియు పబ్లిక్ రేవుల అక్టు (2) 1890 అనుసరించి) మధ్యాహ్నము 2 గంటలకుషెడ్యూలులో ఉదహరించిన ఆఫీసర్లచే కవులువేలం చేయబడును. సదరు కవులు పాటతాలూకు అన్నిషరతులు కాకినాడ ఎగ్జిక్యూటివ్ యింజనీరు రహదార్లు—భవనములశాఖ) వారి కార్యాలయమునుండి 20—3—75 మొదలు 22—3—75 వరకు కార్యాలయము పనిచేయు వేళలయందు పొందవచ్చును. పాటకాలమందు కావలసిన ధరావత్తుసొమ్ము మోతుబరి సర్టిఫికెట్టు ఎంతసొమ్ముకు యీయవలసినది మరియును ప్రభుత్వపు వారి ప్రారంభపు పాటసొమ్మును ఈ దిగువ షెడ్యూలులో ఆ రేవు కెదురుగా గుర్తించబడినది.

పాటదారులు పాటకాలమందు తమమోతుబరి సర్టిఫికెట్టు మరియు ఆదాయపునన్ను చెల్లించి సర్టిఫికెట్టు దాఖలు చేసికొనుచూ ధరావత్తుసొమ్ము చెల్లింపుకు జిల్లాలోని హాజారు ట్రజరీలోగాని లేక ఏ సబ్ ట్రెజరీలోగాని రెవిన్యూ డిపాజిట్టుకు జమకట్టి చెలానా విధిగా దాఖలు పరచవలెను. నగదుగాని, వడ్డీపూరిత దృవ పత్రములుగాని యితర విధముగ జమలు అంగీకరించబడవు.

షెడ్యూలు

వ.నెం	రేవుపేరు	సం.రం.	మోతుబరి సర్టిఫికెట్ సొమ్ము	వేలమువేయు తేది	ధరావతు సొమ్ము	ప్రభుత్వపు ప్రారంభపు పాటసొమ్ము	వేలంవేయుస్థలం	వేలమువేయుఅధికారి
1	2	3	4	5	6	7	8	9
			రు		రు	రు		
1.	ఎదుర్లంక	1.4.75 నుండి 31.3.76	90000	24.3.75	7000	70000	కాకినాడఎగ్జిక్యూటివ్‌ఇంజనీరువారి కార్యాలయము	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రహదారులు, భవనముల శాఖ, కాకినాడ.
2.	బీడుసుక్కుర్రు	1.4.75 నుండి 31.3.76	80000	24.3.75	5000	50000	—డిటో—	—డిటో—

ఎగ్జిక్యూటివ్ యింజనీర్,
రహదారులు, భవనములశాఖ, కాకినాడ.

DIPR & T 332/Advt/75

కావలెను

త్వరలో వెలువడనున్న 'జనప్రభ' దిన పత్రికలో పని చేయుటకు తెలుగు కంపోజిటర్లు కావలెను. మీ అనుభవం, వయస్సు, చదువు, జీతం వగైరాలు తెల్పుతూ తేదీ 20.3.75 లోపుగా వ్రాయండి.

జనప్రభ — అనంతపురం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

నోటిఫికేషన్

ఈ క్రింద సూచించిన ప్రత్యేక వివరము గల జి. ఐ. బార్‌బెడ్ వైర్ ఒక మెట్రిక్ టన్ను సప్లయి చేయుటకు సీలు వేసిన కొటేషనులు ఈ క్రింది సంతకపుదారునిచే తేది 10.3.75 సాయంత్రం 2.00 గంటలలోగా చేరునట్లు కోరబడుచున్నవి. సదరు సీలువేసిన కొటేషనులు అదే రోజు సాయంత్రం 4.00 గంటలకు డివిజనల్ అటవీ శాఖ కార్యాలయమునందు హాజరైన కొటేషనుదారుల సమక్షములో డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసరువారిచే తెరువబడును.

2. ఈ ఆఫీసు నుండి అర్డర్లు పొందిన ఏడు రోజులలో ఈ క్రింది సంతకపుదారునికి వైర్‌లు సరఫరా చేయవలయును.

3. ఒక కేజి రేటు ఎ. ఆర్. ఒ. అచ్చంపేట వారికి తెలియజేయవలయును.

4. ఒక కేజి వైరు నమూనా పొడవును మరియు ప్రతి యొక్క రోలు వైరు బరువును వివరములను తెలుపవలయును.

5. సేల్సుటాక్సు ప్రత్యేకంగా సూచించవలెను.

వివరము

"4 కోణములు కలిగి 14 సెం.మీ.ముఖ వైశాల్యముకలిగి7.5 నుండి 10సెం.మీ.వరకు (3 అం. నుండి 4అం. వరకు) మధ్య దూరము గల బార్‌బెడ్‌తో కూడిన 12 ముఖ వైశాల్యంగల 2" ఫ్లైవాల్వైజ్డ్ బరన్ బార్‌బెడ్ వైరు.

కె. జగన్‌మోహనరావు,
డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసరు,
నాగర్‌కర్నూలు.

DIPR & T 33 /Advt/7

ఆంధ్రప్రదేశ ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణాలయము

ఆంధ్రప్రదేశ ప్రభుత్వము

హైదరాబాదు—500004

రవాణా టెండరు ప్రకటన

కాగితములు యంత్రములు మరియు ఇతర వస్తువులను రైల్వే స్టేషనుల నుండి ట్రాన్సపోర్టు కంపెనీల నుండి మింటు కాంపౌండు నందుగల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణాలయమునకు రవాణా చేయుటకును మరియు పాఠ్యపుస్తకముద్రణాలయము హైదరాబాద్ నుండి రాష్ట్రములోని ప్రాంతీయ విక్రయ కేంద్రములకు పాఠ్యపుస్తకముల రవాణా చేయుటకు 1975—76 సంవత్సరమునకుగాను సీలు చేయబడిన టెండరులు కోరబడుచున్నవి. చెల్లించవలసిన ధరావత్తుపైకము మొదలగా గల పూర్తి వివరములు టెండరు ఫారము నిమిత్తము రు. 10—30 (పది రూపాయల ముప్పది పైసలు మాత్రము) అకవుంట్స్ ఆఫీసరుపేర బ్యాంకు డ్రాఫ్టు ద్వారా జమకట్టవలయును. టెండరు తే: 29—3—75 సాయంత్రము 3 గంటలలోగా డైరెక్టరు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠ్యగ్రంథముల ముద్రణాలయము, హైదరాబాద్—500004అను చిరునామాకు చేరునట్లు పంపవలయును. పై గడువు తదుపరి చేరు టెండరులుఎంతమాత్రమూ పరిశీలింపబడవు.

డైరెక్టరు.

DIPR & T 329/ Advt/75

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పి. డబ్ల్యు. డి. (ఆర్ అండ్ బి) శాఖ

ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు (ఆర్ అండ్ బి) వారి కార్యాలయం రాజమండ్రి

Ref. No. 9745 / EO / 74 dated 26—2—75

1975-76 సం.కు ఫెర్రీ వేలం లీజు రెండవ రీసేలు

1975—76 సం. కు రాజమండ్రి, బొబ్బర్లంక, రాజమండ్రి, కొవ్వూరుల వద్ద లీజు రీ సేల్ కు సంబంధించిన 2—12—74, 22—1—75, 4—2—75 తేదీల నోటిఫికేషనుల దరిమిలా ఈ క్రింది నోటిఫికేషను జారీ చేయబడినది

జయము పొందిన పాటదారుడు లీజు షరతులను పూర్తిగావించుటకు నిర్ణీత వద్దతిలో ధరావత్తు సొమ్మును డిపార్టుమెంటు వద్ద తప్పనిసరిగా ఉంచుచూ కన్సెర్వేటివ్ అర్డర్లు పొందిన తరువాత వారంలోగా ఒకే టపా మొత్తము పాట సొమ్ము చెల్లించవలెను

ఫెర్రీపేరు	కావలసిన	అమ్మకపుతేది	ప్రభుత్వపాట	ధరావతు
రాజమండ్రి, బొబ్బర్లంక రాజమండ్రి, కొవ్వూరు ఫెర్రీ లీజు 75—76		14—3—75 ఉ. 11	1,62,000	10000

అమ్మకము షరతులు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఆర్ అండ్ బి, రాజమండ్రి వారి కార్యాలయము పనివేళలు సమయములో తెలుసుకొనవచ్చును పై ఆఫరేటర్ సొసైటి విషయములో, ఈ అమ్మకములో పాల్గొనుటకు అనుమతి పొందిన పై ఆపరేటర్ సొసైటీల ప్రతినిధిగా వ్యవహరించుటకు అధికారము పొందిన ఉత్తరము దాఖలు చేయువెంట

(సం) పి సీతారామరాజు,
ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, ఆర్ అండ్ బి,
రాజమండ్రి

DIPR & T 331 /Advt/75

మదనపల్లి మునిసిపాలిటి

టెండరు నోటీసు

వీధి దీపములకు కావలసిన మెటీరియలు సప్లయి చేయుటకు గాను టెండరు అని వ్రాసిన సీలువేసిన టెండర్లు తేది : 24—3—75 సాయంత్రము 4.00 గంటల వరకు ఈ క్రింది సంతకపు దారునిచేగాని లేక వారిచే అనుమతించబడిన వారిచే గాని స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు సాయంత్రము 4.30 గంటల నుండి 5.00 గంటల వరకు ఆ సమయమునకు హాజరు అయిన టెండరుదారులు వారిచే అనుమతించిన ఏజంట్లు సమక్షమున మునిసిపల్ కార్యాలయమునందు టెండర్లు తెరువబడును. సీలువేసినకవర్లయందు టెండరులోపాటు దరవత్తుసొమ్ము రు. 800లు జతపర్చి తి కమీషనర్ & స్పెషల్ ఆఫీసరు, మదనపల్లి మునిసిపాలిటీ విలాసమునకు పంపవలెను.

టెండరు నిబంధనలు మరియు షరతులు కావలసినవారు ఈ క్రింది సంతకపు దారు నుండి పోస్టు ద్వారా పొందవచ్చును. లేనియెడల మునిసిపల్ కార్యాలయమునందు ఆఫీసు పనిచేయు రోజులలో ఉదయము 10—30 నుండి సా: 5—00గంటల వరకు పొందవచ్చును.

సుమారు కావలసినవి

1.	2 అడుగుల ట్యూబ్‌లైట్లు (ఫిలిప్స్) జి. ఇ.సి., లేక క్రాంప్టన్).		400 నెంబరు
2.	డిటో స్టార్టర్లు	—డిటో—	300 "
3.	4 అడుగుల ట్యూబ్ లైట్లు	—డిటో—	150 "
4.	డిటో స్టార్టర్లు	—డిటో—	150 "
5.	40 వాట్స్ బల్బు "	—డిటో—	100 "
6.	80 " ఎం.వి. లాంప్స్	—డిటో—	10 "
7.	40 వాట్స్ ఎస్ సి. బల్బుస్ స్టార్టర్లు		200 నెంబరు
8.	—— డిటో ——		200 నెంబరు
9.	2 అడుగుల ట్యూబ్ లైటు పిక్చరు	—డిటో—	10 "
10.	ట్యూబ్‌లైటు సైడుహోల్డర్లు	—డిటో—	20 "
11.	3/20 రాగి వైరు	—డిటో—	3 కాయిలే
12.	3/20 అల్యూమినియం వైరు	—డిటో—	2 "
13.	యస్. ఏ. హోల్డర్లు	—డిటో—	100 నెంబరు

(సం) ఎ యస్ దేవర్, B.A B.L
కమీషనర్ & స్పెషల్ ఆఫీసరు.

స్వయం నిర్ణయ ప్రతిపత్తికై ఇతర మార్గాలద్వారా కృషి

— కరుణానిధి హెచ్చరిక

చెన్నపట్నం, మార్చి 12: స్వయం నిర్ణయ ప్రతిపత్తిని సాధించేందుకు పార్లమెంటరీ, రాజ్యాంగ పద్ధతుల ద్వారా ప్రయత్నిస్తున్నట్టు డి. ఎం. కె. పార్టీ, విభిన్న అంశాలపై ఈ రాష్ట్రం నిజమైన విషయంలో అసమాన పరచే వైఖరిని కేంద్రం ఇంకా కొనసాగించినట్లయితే ఇతర మార్గాలను అవలంబించవలసి వస్తుందని ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి హెచ్చరించారు.

1975—76 రాష్ట్ర బడ్జెట్ పై శాసనసభలోని చర్చకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, సచివాలయ భవనం ఆవరణను రమ్యంగా రూపొందించడానికి కూడా కేంద్రం అనుమతిని తమిళనాడు ప్రభుత్వం పొందవలసి వస్తోందన్నారు. రక్షిత ప్రదేశమైన సెయింట్ జార్జి కోటలో సచివాలయ భవనం వున్నది.)

తంజావూరు దేవాలయం ఆవరణలో రాజరాజ చోళుని విగ్రహ స్థాపనకు అనుమతివ్వడానికి కేంద్రం నిరాకరించిందని, అయితే "పరాక్రమార్జి"ని ప్రతిష్ఠించడానికి కొత్త కట్టడాన్ని నిర్మించారని ఆయన అన్నారు. ఇలాంటి విషయాలను స్వల్పమైనవిగా తీసుకోరాదని ఇది తమిళుల ఆత్మగౌరవానికి దెబ్బ కలిగించేదని ఆయన అన్నారు.

రాష్ట్రాలకు ఆర్థిక సహాయం విషయంలో కేంద్రం చిన్న చూపు చూస్తోందని, ఇలాంటి వైఖరి కొనసాగే పక్షంలో "కేంద్రం చేసే అవమానాల నుంచి తప్పించుకోడానికి" రాష్ట్రాలు ఆందోళన చేయవలసిన పరిస్థితి ఏర్పడగలదని శ్రీ కరుణానిధి హెచ్చరించారు.

స్వయం నిర్ణయ ప్రతిపత్తి అనేది రాష్ట్రానికి విస్తృతాధికారం కోసం ఉద్దేశించబడినదే కాని, పార్టీ లోగడ ఎప్పుడో కోరిన 'ద్రవిడ నాడు" కోర్కెలో దీనిని నుండి వేర్పడుతుందా ఎలాంటి ఆధారం లేదని తమ పార్టీ పదేపదే స్పష్టం చేసిందని ముఖ్యమంత్రి అన్నారు.

—:o:—

ఐ. ఎ. ఎస్. అధికారుల భాధ్యత: ప్రధాని హితవు

న్యూఢిల్లీ, మార్చి 12 : పరిపాలకులు తాము ప్రజాప్రతినిధులమన్న విషయం జ్ఞాపకం ఉంచుకుని, వారితో ఆత్మీయతను సంపాదించుకోవాలని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి సలహా ఇచ్చారు.

ఐ. ఎ. ఎస్. ప్రొబేషనర్లు ఇటీవల తమను కలుసుకున్నప్పుడు ప్రధాన మంత్రి ఈ సలహా ఇచ్చారు.

పరిపాలకులు కేవలం ఉత్తర్వులను అమలు జరిపేవారు మాత్రమే కాదనీ, ఏ ఉత్తర్వు అయినా సవ్యంగా లేకపోతే వారు మార్పులను సూచించవచ్చునని శ్రీమతిగాంధి అన్నారు.

ఉత్తర్వులను ధిక్కరించవలసిందిగా ప్రభుత్వోద్యోగులకు ఇవ్వబడుతున్న పిలుపులను ప్రస్తావించి, ప్రభుత్వ కార్యక్రమాలు పార్లమెంటు ఆమోదించినవని ఆమె చెప్పారు.

ప్రస్తుత వ్యవస్థకంటే బాగా పని చేసే వ్యవస్థ మరొకటి ఉన్నదని ఎవరైనా భావిస్తే, జాతీయత స్థాయిలో చర్చకు తాము సిద్ధంగా ఉన్నామనీ, ఆచరణ సాధ్యమైనదీ, దేశానికి ప్రయోజనకరమైనదీ ఏదైనాసరే ఆమోదించడానికి తాము వెనుకాడమనీ ప్రధానమంత్రి చెప్పారు.

—:o:—

రోడ్ల చీఫ్ ఇంజనీర్‌పై ఆరోపణలు : అసెంబ్లీకి అందజేతకు సమ్మతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 12: రాష్ట్ర రోడ్లు—భవనాలశాఖ చీఫ్—ఇంజనీర్‌పై వచ్చిన కొన్ని ఆరోపణలను గురించిన అవినీతి నిరోధకశాఖ నివేదికనూ, నిఘాకమీషనర్ అభిప్రాయాన్ని పురపాలక ప్రజారోగ్య వ్యవహారాలశాఖ పరిశీలిస్తున్నదని ఇటీవల శాసనసభలో పబ్లిక్‌వర్క్సు శాఖామంత్రి శ్రీ చనుమోలు వెంకటరావు చెప్పారు.

శ్రీ నల్లపురెడి శ్రీనివాసులరెడి (ఎస్. డి.ఎస్.) ప్రశ్నకు జవాబిస్తూ ఆయన ఈ రోజు ఈ విషయం చెప్పారు. చీఫ్ ఇంజనీర్ పైన మంజీర నుంచి నీటిపథకం రెండవ దశ విషయంలో ఆరోపణలు వచ్చినవన్నారు.

ఈ ఆరోపణలు ఏవో స్పష్టంగా సభకు తెలపాలని ఉభయ పక్షాల సభ్యులు కోరగా, పురపాలక శాఖనుంచి తెప్పించి యిస్తామని మంత్రి అన్నారు.

అందువలన సభాపతి మూడు రోజులలో సమాచారం సభకు అందజేయమని మంత్రిని కోరారు.

—:o:—

ములుగు సమితి బడ్జెట్ ఆమోదం

హైదరాబాద్, మార్చి12: వరంగల్‌జిల్లా ములుగు పంచాయతి సమితి సర్వసభ్య సమావేశం మార్చి 4 వ తేదీన జరిగింది. సమితి అధ్యక్షుడు శ్రీ ఎ. కేశవరావు సమావేశానికి అధ్యక్షత వహించారు. వ్యవసాయ కార్యక్రమాలను సమీక్షిస్తూ రామీంటా కాలంలో 9000 ఎకరాలలో నాట్లు వేశారని 5500 బస్తాల ఎరువులు పంపిణీ చేశారని తెలిపారు

కాంగ్రెస్ కార్యకర్తల కర్తవ్యం: ముఖ్యమంత్రిప్రభృతుల విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 12 : పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెసు శిక్షణా శిబిరం ఈనెల 7, 8, 9 తేదీలలో తాడేపల్లిగూడెంతాలూకా అనంతపల్లిలో జరిగింది. ఇది స్థానిక ఆహ్వాన సంఘం సహకారంతో పి. సి. సి. ఆధ్వర్యాన జరిగింది. ఈ శిబిరంలోనం పాలాలో ప్రత్యేకంగా పందిరిలు వేశారు. శిబిరంలో పాల్గొన్న వారంతా శిబిరంలోనే మకాం ఉన్నారు.

200 మంది ఆహ్వానితులలోను 150 మంది కాంగ్రెసు కార్యకర్తలు హాజరయ్యారు. వీరిలో మహిళలు, యువకులు, స్వాతంత్ర్య యోధులు ఉన్నారు.

పి. సి. సి. అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ 7వ తేదీ ఉదయం శిబిరాన్ని ప్రారంభించారు. ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, పార్లమెంటు సభ్యుడు, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఉపనాయకుడు శ్రీ వి.బి.రాజు, పంచాయతీరాజ్ మంత్రి శ్రీ లక్ష్మీదాసు, పి. సి. సి. ప్రధానకార్యదర్శి శ్రీ టి. హయగ్రీవాచారి, పి. సి.సి. అర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ ఎం. వెంకట్రామయ్య పాల్గొన్నారు.

తొలుత శ్రీ వెంకటనారాయణ కాంగ్రెస్ పతాకను ఆవిష్కరిస్తూ శిక్షణ శిబిరాన ప్రాముఖ్యతను వివరించారు. స్వాతంత్ర్య సమరంలో గాంధీజీ నాయకత్వాన, ఇప్పుడు శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వాన కాంగ్రెస్ పాత్రను వివరించారు. ప్రజల సమస్యలను, కోర్కెలను పరిష్కరించడానికి కాంగ్రెసును పటిష్టమైన సంస్థగా రూపొందించాలని ఆయన కోరారు.

శ్రీ వి. బి. రాజు మాట్లాడుతూ దేశంలోని రాజకీయ, ఆర్థిక పరిస్థితులను వివరించారు. మితవాద అభివృద్ధి నిరోధకులను, జయప్రకాశ్‌లను ఎదుర్కొనడానికి పార్టీలో సమైక్యత అవసరమన్నారు.

శ్రీ వెంగళరావు మాట్లాడుతూ దేశం ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర అభివృద్ధి కార్యకలాపాలను వేదల, బలహీనవర్గాల అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం, కేంద్రప్రభుత్వం చేపట్టిన పథకాలను గురించి వివరించారు. ఈ పథకాలు పటిష్టంగా అమలు కావడానికి పూనుకోవలసిందిగా కాంగ్రెస్‌కార్యకర్తలను కోరారు. ప్రజాస్వామ్య వ్యతిరేక ఆందోళనలవల్ల ఉన్నముప్పును గుర్తించాలని కోరుతూ, ప్రజలకు ఉత్తేజాన్ని కూర్చే శ్రీమతి గాంధి ఆధ్యుదయ నాయకత్వాన్ని బలపర్చవలసిందిగా కోరారు. ముఖ్యంగా గ్రామాలలోని మహిళల ఆభ్యుదయానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ లక్ష్మీదాసు మాట్లాడుతూ శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ వెంగళరావు నాయకత్వాన కాంగ్రెసు పార్టీ సాధించిన ఫలితాలను వివరించారు.

శ్రీ హయగ్రీవాచారి ప్రసంగిస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను, సూత్రాలను వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు అమలుపరచబోయే అభ్యుదయ కార్యక్రమాలకు ప్రతి పక్షాలు అవరోధాలను కలిగిస్తున్నాయనీ,వారి ఆటలను సాగనీయకుండా పార్టీని పటిష్టం చేయాలనీ, ప్రజలను సమీకరించాలనీ కార్యకర్తలను కోరారు.

శ్రీ వీరమాచనేని మాట్లాడుతూ ప్రజాస్వామ్య సోషలిజంను వివరించారు. పార్టీని పటిష్టం చేయడానికి కార్యకర్తలు అమలుచేయడానికి ఒక పథకాన్ని ఆయన సూచించారు.

శ్రీ సత్యనారాయణ నాయకత్వాన సేవాదళ్ కార్యకర్తలు శిబిరంలో క్రమశిక్షణను నిలబడంలో సహకరించారు. శ్రీ ఎస్. మృత్యుంజయరావు వందన సమర్పణ చేశారు.

మార్చి 6 న తేదీన న్యూఢిల్లీ ప్రజాయాత్రకు నాయకత్వం వహించి పార్లమెంటుకు వెళ్లిన శ్రీ జయప్రకాశ్‌నారాయణ్, లోక్‌సభ సభాపతి శ్రీ ధిల్లాకు వినతిపత్రంసమర్పిస్తున్న దృశ్యం.

మహారాష్ట్రలో ఉపాధి కల్పనకు ప్రత్యేక పన్ను

బొంబాయి, మార్చి 12 : మొత్తం మీద 44.34 కోట్ల రూపాయలలోటుతో 1975—76 సంవత్సరానికి సంబంధించిన మహారాష్ట్ర బడ్జెట్‌ను రాష్ట్రఆర్థిక మంత్రి శ్రీ ఎం. డి. చౌధురి మొన్న రాష్ట్ర శాసన సభకు సమర్పించారు.

ప్రైవేటు కార్ఖానాపై ఉపాధిహామీపన్నార్జిని విధించబడింది. దిగుమతి చేసుకోబడినకార్ఖానాపై నూరుశాతం, మిగిలిన వాటిమీద 25 శాతం ఈ సర్చార్జి వుంటుంది. దీనివల్ల 75లక్షల రూపాయల రాబడి వుండగలదని అంచనా వేయబడింది.

ఏడాదిలో 10 లక్షలకు మించి వ్యాపారం చేసే వర్తకులు చెల్లించే అమ్మకాలపన్నుపై ఆరుశాతం ఈ సర్చార్జి విధించబడు తుంది. దీనివల్ల 7.20 కోట్ల రూపాయలు రాగలదని అంచనా వేయబడింది.

ఈ సర్చార్జిని వినిమయదారుల నుంచి వర్తకులు వసూలు చెయ్యకుండా నిబంధన రూపొందించబడుతుందని ఆర్థిక మంత్రి చెప్పారు. కిరోసిన్, శాకసూనెలు, వనస్పతి, పక్కపొడి, అగ్గిపెట్టెలు, 15 రూపాయల వరకు ఖరీదైన పాదరక్షలు, వ్యవసాయ యంత్రాలు ఈ సర్చార్జి నుంచి మినహాయించబడ్డాయి.

పట్టణాలలో కాపరాలకు ఉపయోగించని స్థిరాస్తుల పై విధించే విద్యాసెస్సులో 25 శాతం ఈ సర్చార్జి వుంటుంది. దీనివల్ల 1.30 కోట్ల రూపాయలు రాబడి రాగలదని అంచనా వేశారు.

—:o:—

పెదపట్నంలో రు. 30 వేల విదేశీ వస్త్రాలు స్వాధీనం

("స్వకీయ విలేఖరి")

బందరు, మార్చి 12 : పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ కె. ఎన్. ఎం. రెడ్డి, సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ బి. పి. డి. చౌదరి, శ్రీ టి. కృష్ణమూర్తి, వారి సిబ్బంది బందరు తాలూకా పెదపట్నం హరిజనవాడపై గతరాత్రి దాడిచేసి, రు. 30 వేలు విలువగల విదేశీవస్త్రాలను స్వాధీనం చేసుకున్నారు.

లెవీఇవ్వనందుకు జరిమానా

పకాలంలో లెవీధాన్యం చెల్లించనందుకు శ్రీమతి కాట్రగడ్డ భాగ్యలక్ష్మమ్మ (జెంజేరు), మాదాసు రాఘవయ్య (కంచడం) అనే వారికి చెరో రు. 125 జరిమానా విధిస్తూ సెకండ్ అడిషనల్ జుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేటు శ్రీ అచ్చయ్య నేడు తీర్పు చెప్పారు. వీరిరువురూ ప్రభుత్వం కేసుపెట్టిన తర్వాత పూర్తిగా లెవీధాన్యం చెల్లించారు.

మాగంటి అన్నపూర్ణ దేవి ఆదర్శసేవలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 12 : జాతీయోద్యమంలో మాగంటి అన్నపూర్ణ దేవివంటి ఆంధ్ర మహిళలు ఎన్నో త్యాగాలు చేశారు. అదే విధంగా స్వతంత్ర భారతంలో ప్రజాసేవకు స్త్రీలు అంకితం కావాలి. గాంధేయ సిద్ధాంతాలు ఆధారంగా సమాజంలో నైతిక విలువలు పెంచడానికి వారు కృషి చేయాలని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ ఇటీవల గాంధి భవన్‌లో ఏర్పాటయిన పార్టీ మహిళా విభాగం జిల్లా కన్వీనర్లు రాష్ట్ర సలహా సంఘ సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ సలహా ఇచ్చారు.

రాష్ట్ర మహిళా విభాగం కన్వీనర్ శ్రీమతి కొండా పార్వతిదేవి ఈ సమావేశం ఏర్పాటు ఈశారు.

ఆమె తమ స్వాగతోపన్యాసంలో జాతీయోద్యమంలో స్వతంత్ర భారతంలో మహిళలు చేసిన ఘన కార్యాలు స్త్రీలకు సాంఘిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో జరుగుతున్న అన్యాయాలు వివరించారు.

వీటి నివారణకు కాంగ్రెసు అధ్యర్యాన బలీయమైన ఉద్యమం ప్రారంభించాలని ఆమె అన్నారు. శ్రీమతులు రేబాల దమయంతి, సదాలక్ష్మి, విద్య, కోకా రత్నమాల, విజయరామానుజం, రామానుజమ్మ, లక్ష్మీ దేవి, డా. కళావతి, కార్యదర్శి శ్రీ టి. వెంకట్రామయ్య కూడా ప్రసంగించారు.

ఈ సమావేశం వెంటనే బ్యాంకు స్థాయిలో స్త్రీల విభాగం సంఘాలు ఏర్పాటు చేయాలని, మహిళా విభాగం అఖిలభారత సమావేశాలకు కన్వీనరులు, ఇతరులు వెళ్లేందుకు ఖర్చులు మంజూరు చేయాలని ఆర్థిక సాంఘిక, రాజకీయ రంగాలలో సమావేశాలకు లభించవలసిన గ్రామీణ ప్రాంతాలలో విన్నతరహా పరిశ్రమలు ఏర్పాటు చేసి, స్త్రీల ఆర్థిక పరిస్థితి మెరుగుదల చేయాలని కోరుతూ తీర్మానించారు. 23 మంది మహిళలు పాల్గొన్నారు. వారిలో మంత్రి శ్రీమతి ఎం. లక్ష్మీ దేవి కూడా ఉన్నారు.

రు. 30 వేల నగలు దొక్కం అపహరణ

ఏలూరు, మార్చి 12 : కొవ్వూరుతాలూకా గజ్జారం వద్ద 9 రాత్రి ఒక యింటి నుంచి 30 వేల రూపాయలు విలువైన నగలు, నగదు దోచుకోబడ్డాయి అని పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ ఎం. హెచ్. వి. భాస్కరన్ తెలిపారు.

సుమారు 20 మంది అజ్ఞాత వ్యక్తులు గ్రామస్థులందరూ చూస్తుండగా ఈ దోపిడీ చేశారని, ముగ్గురు స్త్రీలను తీవ్రంగా కొట్టారని, రాళ్ళు విసిరి గ్రామస్థులను బెదరించారని ఆయన చెప్పారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో గడచిన మూడు మాసాలలో బందిపోటు దొంగతనం జరుగడం యిది ఏడవ సారి. నేరస్థులు సెటిల్మెంట్‌కు చెందినవారని అనుమానించబడుతున్నది.

ఒక ఇన్‌స్పెక్టరు, నలుగురు సబ్ ఇన్‌స్పెక్టర్లు, 20 మంది కానిస్టేబుల్స్ ఈ దొంగతనాల దర్యాప్తు నిమిత్తం ప్రత్యేకించి నియోగించబడ్డారని శ్రీ భాస్కరన్ తెలిపారు. (స్వ.వి.)

పాక్‌కు ఆయుధాలపై అమెరికా వాదం పచ్చిమోసం: చవాన్ నిశిత విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 12 : పాకిస్తాన్‌కు ఆయుధాల సరఫరాపై నిషేధాన్ని ఎత్తివేయడానికి అమెరికా చెప్పిన కారణాలు నిష్పాక్షిక పరీక్షకు నిలవేవి కావని అందువల్ల అవి భారత్‌కు ఆమోదనీయం కావని, విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ చవాన్ నిన్న రాజ్యసభలో చెప్పారు.

ఈ కారణాలు చెప్పి అమెరికా తనను తాము మోసగించుకోవడానికి లేదా భారత్‌ను మోసగించడానికి ప్రయత్నిస్తున్నదని, అమెరికాతో పరిణతి చెందిన సంబంధాలు పెంపొందించుకోవాలని భారత్ కోరుతున్నందున తాము నిర్మొగమాటంగా ఈ విషయం చెబుతున్నామని ఆయన అన్నారు.

అయితే గంటలపాటు ఈ అంశంపై జరిగిన ప్రత్యేక చర్చకు సమాధానమిస్తూ, అమెరికా నిర్ణయాన్ని వామపక్షాలవారు, మితవాదులు, మధ్యేవాదులు కూడా ఖండించడం ఆనందదాయకంగా ఉన్నదని ఆయన అన్నారు

అమెరికా నిర్ణయం తెలిసిన పక్షం రోజుల్లోనే శ్రీ భుట్టో ధోరణిలో మార్పు వచ్చిందని, ఆయన మళ్లీ యుద్ధాన్ని గురించి మాట్లాడాడని శ్రీ చవాన్ పేర్కొన్నారు. ఆయనను గురించి అంతగా పట్టించుకోకూడదని ఒక్కొక్కసారి తమకు అనిపిస్తూ ఉంటుందని, కాని ఆయన విషయంలో నిర్లిప్తంగా కూడా ఉండరాదని అనుభవం చెబుతున్నదని శ్రీ చవాన్ వ్యాఖ్యానించారు.

శ్రీ భుట్టో యుద్ధాన్ని గురించి మాట్లాడినప్పటికీ, సిమ్లా ఒప్పందం ఉద్దేశ్యాన్ని బలపరచడానికి ఉపఖండంలో శాంతిని పెంపొందించడానికి తన కృషిని భారత్ కొనసాగిస్తుందని ఆయన అన్నారు.

అమెరికా ప్రభుత్వం చెప్పే కారణాలు భారత్‌కు ఎందుకు ఆమోదనీయం కావో వివరిస్తూ, బంగ్లాదేశ్ విమోచన అనంతరం పాకిస్తాన్ మరింత శక్తిమంతమైందని, అందువల్ల తనకు భద్రత లేదని పాకిస్తాన్ భావించడమన్న ప్రశ్న లేదని శ్రీ చవాన్ చెప్పారు.

భారత్ ఈ ఏడాది తన బడ్జెట్ 20 నుంచి 21 శాతం రక్షణకు ఖర్చుపెడుతుందని, కాగా పాకిస్తాన్ ఖర్చు 56 శాతం అని ఆయన పేర్కొన్నారు.

తమ మిత్ర దేశానికి తాము సహాయపడకతప్పదని మాజీ అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ నుంచి, డాక్టర్ కిసింజర్ వరకు చెప్పారని, సోవియెట్ యూనియన్‌తోనూ, చైనాతోనూ, భారత్‌తోనూ తాము స్నేహ సంబంధాలు కోరుతున్నామని కూడా వారు చెబుతున్నారని పేర్కొంటూ ఈ పరిస్థితిలో ఎవరికి వ్యతిరేకంగా పాకిస్తాన్‌ను తమ మిత్ర దేశమని వారు చెబుతున్నారని ఆయన ప్రశ్నించారు.

ఆసియా సమిష్టి భద్రతా వ్యవస్థను నిర్మించాలని కొందరు సభ్యులు చేసిన విజ్ఞప్తిని గురించి ప్రస్తావిస్తూ యిది కేవలం రాజకీయ, ఆర్థిక సహకారం వరకే అయితే సమస్యే లేదని శ్రీ చవాన్ చెప్పారు. కాని యిది మరెవరికో వ్యతిరేకమైనదన్న అనుమానాన్ని కలుగజేయరాదని ఆయన పేర్కొన్నారు.

భారత్ ఈ ప్రస్తుత విదేశాంగ విధానాన్ని కొనసాగిస్తుందని, విబంధ విధానాన్ని ఇంకా బలపరచడానికి, ఇరుగుపొరుగు దేశాలతో స్నేహపూర్వక సంబంధాలను పెంపొందించుకోవడానికి కృషి కొనసాగించబడుతుందని ఆయన స్పష్టం చేశారు.

పెదపట్నంలో రు. 30 వేల విదేశీ వస్త్రాలు స్వాధీనం

("స్వకీయ విలేఖరి")

బందరు, మార్చి 12 : పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ కె. ఎన్. ఎం. రెడ్డి, సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ బి. పి. డి. చౌదరి, శ్రీ టి. కృష్ణమూర్తి, వారి సిబ్బంది బందరు తాలూకా పెదపట్నం హరిజనవాడపై గతరాత్రి దాడిచేసి, రు. 30 వేలు విలువగల విదేశీవస్త్రాలను స్వాధీనం చేసుకున్నారు.

లెవీఇవ్వనందుకు జరిమానా

పకాలంలో లెవీధాన్యం చెల్లించనందుకు శ్రీమతి కాట్రగడ్డ భాగ్యలక్ష్మమ్మ (జెంజేరు), మాదాసు రాఘవయ్య (కంచడం) అనే వారికి చెరో రు. 125 జరిమానా విధిస్తూ సెకండ్ అడిషనల్ జుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేటు శ్రీ అచ్చయ్య నేడు తీర్పు చెప్పారు. వీరిరువురూ ప్రభుత్వం కేసుపెట్టిన తర్వాత పూర్తిగా లెవీధాన్యం చెల్లించారు.

పాక్ కొనుగోలుచేసే ఆయుధాల తొలిజాబితా

న్యూయార్క్, మార్చి 12 : అమెరికా నుంచి పాకిస్తాన్ కొనుగోలు చేసే ఆయుధాల తొలిజాబితాలో ఎఫ్—5 జెట్ ఫైటర్లు, ఎం—60 టాంకులు, జలాంతర్గాములు, శతఘ్నులు ప్రత్యేకమయిన మందుగుండు సామగ్రి వుంటాయి.

రెండు టాంకు విధ్వంసక రాకెట్‌లు, భూమిపై నుంచి ఆకాశంలోకి ప్రయోగించే రాకెట్‌లు కూడా ఈ జాబితాలో వుంటాయి.

బ్యాంకు బుణాలను రైతులు వినియోగిస్తున్నతీరు: మంత్రి శ్రీ మండలివిమర్శ

(స్వకీయ విలేఖరి)

గుడివాడ, మార్చి 12 : కృష్ణా సహకార కేంద్రబ్యాంకు తొమ్మిదవశాఖనుబంటుమిల్లి లో విద్యాశాఖామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు మొన్న ఉదయం ప్రారంభోత్సవంచేస్తూ విదేశాలలో మాదిరిగా ఇక్కడ కూడా ప్రతి వారు బ్యాంకింగ్ పద్ధతిని అలవర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు.

సహకార సంస్థలు షెడ్యూల్డ్‌బ్యాంకులు నుండి రైతులు ఏ అవసరాలకు అప్పులు తీసుకుంటున్నారో, వాటిని ఖర్చు చేయకపోవడంవల్ల రైతులు తమ బుణాలనుచెల్లించలేక పోతున్నారనీ, దీనివల్ల రిజర్వు బ్యాంకు ఈ బ్యాంకులపై అప్పులనీయడంలో అనేక ఆంక్షలను విధిస్తోందనీ అన్నారు.

బంటుమిల్లిలో జూనియర్ కాలేజి ప్రారంభించాలని శాసన సభ్యుడు శ్రీ పనిడేశ్వరరావు ప్రభృతుల విజ్ఞప్తిని ప్రస్తావించి, ప్రభుత్వం ప్రతి తాలూకాలోను జూనియర్ కాలేజిని నెలకొల్పదలచిందనీ, భవిష్యత్తులో ఇంకా 20 తాలూకాలలో నెలకొల్పవలసి ఉన్నదనీ, కాబట్టి ఈ విషయాన్ని సానుభూతితో పరిశీలిస్తామనీ హామీ యిచ్చారు.

సభకు శాసన సభ్యుడు శ్రీ పి. పనిడేశ్వరరావు అధ్యక్షత వహించారు.

జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ పిప్పనేని కోటేశ్వరరావు, మాట్లాడుతూ రైతుకు వారి అస్తిని విలువకట్టి రెవెన్యూ అధికారులు పాస్‌పుస్తకాల ద్వారా తెలియజేస్తే ఆ రైతు షెడ్యూల్డ్ బ్యాంకులలోగాని, సొసైటీలోగాని అప్పులనుకునే ఏలు కలుగుతుందన్నారు. తెలివిగల రైతు తన ఆస్తికన్నా అనేరెట్లు అప్పులు తెచ్చుకొంటున్నాడనీ, నిజాయితీగల రైతులకు అప్పులు దొరకడం లేదనీ అన్నారు.

సహకార సంఘాలను పటిష్టం చేయాలనీ, సహకార బ్యాంకులు రైతులకు సరియైన కాలంలో అప్పులు యివ్వాలనీలన్నారు.

శ్రీయుతులు ఘంటా కృష్ణమూర్తి (ఎం. ఎల్. సి), టి. కుటుంబరావు, ఎస్. కె. సూర్యప్రకాశరావు, వి. బాబూరావు ప్రభృతులు ప్రసంగించారు

చివరన కె. సి. పి. బ్యాంకు ఛైర్మన్ శ్రీ డి. సి. సుదాకరరావు స్వాగతం చెబుతూ ఈ బ్యాంకు రైతులకు బంగారు నగలకు నగదు చేయబడిన సంవత్సరాల మీద ఈ మీద బసవరి నాటికి రు. 1 కోటి మేరకు వ్యాపారం చేసినట్లు చెప్పి, బ్యాంకు కార్యకలాపాలను వివరించారు. బ్యాంకు కార్యదర్శి శ్రీ వి. హెచ్. నాగేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

పాకిస్తాన్ చర్యలవల్ల దక్షిణ ఆసియాలో అశాంతి

న్యూఢిల్లీ, మార్చి 12 : పాకిస్తాన్ చర్యలు ఈ ప్రాంతంలో ఆందోళనను, అశాంతిని కలిగిస్తున్నాయని రాష్ట్రపతి, అస్సాం గవర్నర్ అధ్యక్షుడు నిశితంగా విమర్శించారు.

అస్సాం అధ్యక్షుడు శ్రీ మహ్మద్‌ధాపూద్ ఇక్కడికి వచ్చిన సందర్భంగా ఆయన గౌరవార్థం మొన్న రాత్రి రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ విందు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ప్రజల శాంతి స్థానాలు సుస్థిరతకు ముప్పు తెచ్చే చర్యలు చేయడం దురదృష్టకరమన్నారు.

అయితే శ్రీ దాపూద్ మాత్రం నిర్దిష్టంగా పాకిస్తాన్‌ను ఎత్తిచూపకుండా, ఈ ప్రాంతంలో అశాంతిని, అందోళనను కలిగిస్తున్నది పాకిస్తాన్ అన్నారు.

బెలూచిస్థాన్, ఉత్తరపశ్చిమ సరిహద్దు రాష్ట్రాలలో పాకిస్తాన్, మారణహోమంతో ఉన్నసమయంలో పాకిస్తాన్‌కు అయుధాల సరఫరా నిషేధాన్ని అమెరికా ఎత్తివేయడం అర్థంలేనిదనీ ప్రకటించారనీ, ప్రజలకు తీవ్ర ఆందోళన కలిగించిందన్నారు. ఇది యీ ప్రాంతంలో ఈ మానవత్వానికి దారితీయగలదనీ, ఆయుధాల పోటీ ప్రారంభం కాగలదనీ, ఈ ప్రాంతంలో శాంతికి నలో ముప్పు రాగలదనీ ఆయన హెచ్చరించారు.

ఈ ప్రాంతంలోని దేశాలు తమ పరిమిత వనరులను ఆయుధాలపైకన్నా అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించే విధం కలిగేదనీ అన్నారు.

నాగాలాండ్‌లో కొత్త మంత్రివర్గం

షిల్లాంగ్, మార్చి 12 : నాగాలాండ్‌లో నాగాసెషనలిస్ట్ ఆర్గనైజేషన్ మంత్రివర్గం మొన్న ఏర్పడింది. కొహిమాలోని కేబినెట్‌లో నాగాలాండ్ గవర్నర్ శ్రీ ఎల్. పి.సింగ్ 17 మంది మంత్రులచేత ప్రమాణ స్వీకారం చేయించారు.

మంత్రివర్గంలో ఏడుగురు కేబినెట్ మంత్రులు, ఏడుగురు సహాయ మంత్రులు మిగతా వారు ఉపమంత్రులు.

కేబినెట్ మంత్రులలో ముఖ్యమంత్రి జాన్ కొన్యాక్‌బాదీ, శ్రీ టి. ఎ. నాచిలి, శ్రీ మాఖిలూసూమా, శ్రీ ఎంగ్వాంగ్‌కొన్యాక్, శ్రీ లింగ్‌కాక్, శ్రీ షైవాంగ్‌కొన్యాక్, ఆర్. ఎస్. ఎస్ ఉన్నారు.

శ్రీ విజోల్‌వాయుటత్వాన గల యునైటెడ్ డెమొక్రాటిక్ ఫ్రంట్ మంత్రివర్గం 9 సంవత్సరాలు అధికారంలో ఉన్నది. శాసనసభలోని 60 మందిలోను తమకు 37 మంది సభ్యులు ఉన్నట్లు నాగాసెషనలిస్ట్ ఆర్గనైజేషన్ పేర్కొంది.

పాకిస్తాన్ చర్యలవల్ల దక్షిణ ఆసియాలో అశాంతి

న్యూఢిల్లీ, మార్చి 12 : పాకిస్తాన్ చర్యలు ఈ ప్రాంతంలో ఆందోళనను, అశాంతిని కలిగిస్తున్నాయని రాష్ట్రపతి, అస్సాం గవర్నర్ అధ్యక్షుడు నిశితంగా విమర్శించారు.

అస్సాం అధ్యక్షుడు శ్రీ మహ్మద్‌ధాపూద్ ఇక్కడికి వచ్చిన సందర్భంగా ఆయన గౌరవార్థం మొన్న రాత్రి రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ విందు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ప్రజల శాంతి స్థానాలు సుస్థిరతకు ముప్పు తెచ్చే చర్యలు చేయడం దురదృష్టకరమన్నారు.

అయితే శ్రీ దాపూద్ మాత్రం నిర్దిష్టంగా పాకిస్తాన్‌ను ఎత్తిచూపకుండా, ఈ ప్రాంతంలో అశాంతిని, అందోళనను కలిగిస్తున్నది పాకిస్తాన్ అన్నారు.

బెలూచిస్థాన్, ఉత్తరపశ్చిమ సరిహద్దు రాష్ట్రాలలో పాకిస్తాన్, మారణహోమంతో ఉన్నసమయంలో పాకిస్తాన్‌కు ఆయుధాల సరఫరా నిషేధాన్ని అమెరికా ఎత్తివేయడం అర్థంలేనిదనీ ప్రకటించారనీ, ప్రజలకు తీవ్ర ఆందోళన కలిగించిందన్నారు. ఇది యీ ప్రాంతంలో ఈ మానవత్వానికి దారితీయగలదనీ, ఆయుధాల పోటీ ప్రారంభం కాగలదనీ, ఈ ప్రాంతంలో శాంతికి నలో ముప్పు రాగలదనీ ఆయన హెచ్చరించారు.

పిడుగుపడి ఇద్దరుమృతి

హైదరాబాద్, మార్చి 12 : సెంట్రల్ జిల్లాలోని నల్గొండ గ్రామంలో 8వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వేళ పిడుగుపడి రుంజుం భూలక్ష్మి, పోగుల్ల యాదయ్య మరణించారు.

శ్రద్ధాంజలి

శ్రీమతి అన్నపూర్ణదత్

శ్రీ కంచర్ల శ్రీరామమూర్తి — శ్రీమతి సోమకుమారి

మా పెద్ద విద్యుపురాలు శ్రీమతి కంచర్ల అన్నపూర్ణ దత్, మా విద్యుంకుడు శ్రీ కంచర్ల శ్రీరామమూర్తి, మా విద్యుపురాలు శ్రీమతి కంచర్ల సోమకుమారి 1—3—75న కారు ప్రమాదంలో అసువులు బాసి మమ్మందరను అపారి దుఃఖ సాగరములో ముంచివేసినారు. వీరి ఆత్మకు శాంతిని ప్రసాదించవలసిందిగా భగవంతుని ప్రార్థిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

మచిలీపట్నం, 9—3—75

పాలకుర్తి లక్ష్మీగణపతిరావు, రాజరాజేశ్వరి
" లక్ష్మీపాండురంగారావు (అల్లుడు)

ఆంధ్రప్రదేశ్ వాసులారా! ఇప్పుడు మీకొక అవకాశం లభిస్తోంది. మీ దుర్బిణీలను బయటికి తీయండి. చుట్టూ చూడండి. ఒక కొత్త పక్షి పట్టణంలో వుంది. బార్లలోనూ, హోటళ్లలోనూ, కాక్ టెయిల్ పార్టీలలోనూ; మీకు ఆ పక్షి అన్ని ప్రదేశాల్లోనూ కనపడుతుంది. ఆ పక్షిని రోజీ పెలికాన్ అని పిలుస్తారు.

అంతర్జాతీయ స్థాయిలో నాణ్యతగల బీర్‌లో పోస్టుకు ప్రత్యేకత రోజీ పెలికాన్‌లో వుంది. ఖ్యాతిగడించి వుంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో రోజీ పెలికాన్లు సులభంగా లభిస్తున్నాయి. చెన్నార్కోట్ నివాసుల సహకారంతో నెలకొల్పిన అత్యాధునిక కర్మాగారం —హర్యానా బ్రివరీస్ నుంచి ప్రతి వారం 50,000 రోజీ పెలికాన్లు ఆంధ్రప్రదేశ్‌కు చేరుకుంటున్నాయి. హర్యానా బ్రివరీస్‌లో అధునాతనమైన "వైడ్ మిల్లింగ్" పద్ధతిని ఉపయోగిస్తున్నారు. ప్రత్యేక తరహా అర్థిక్రమంలో పూర్తిగా ఆరోగ్యకరంగా తయారు చేస్తారు. మీ దుర్బిణీలను బయటికి తీయండి. చుట్టూ చూడండి. ఒక కొత్త పక్షి పట్టణంలో వుంది. బార్లలోనూ, హోటళ్లలోనూ, కాక్ టెయిల్ పార్టీలలోనూ; మీకు ఆ పక్షి అన్ని ప్రదేశాల్లోనూ కనపడుతుంది. ఆ పక్షిని రోజీ పెలికాన్ అని పిలుస్తారు.

మీ బీర్‌ను ఎలా ఆనందించాలో అన్న అంశంపై ఉచిత సమాచారం కోసం "బీర్ ఎటికెట్". పోస్టు బాక్స్ నెం. 313, న్యూ ఢిల్లీ-110001 కి వ్రాయండి.

రోజీ పెలికాన్
లేగర్ బీర్

HARYANA BREWERIES

ఆంధ్రప్రదేశ్—పక్షులను తిలకించేవారి స్వర్గం.



HT-HB-3619 Tel-

మీ గుమ్మం దగ్గర సర్వీసు

ఎల్ & టి వారు మీ వ్యాపార స్థలముల దగ్గరకు వచ్చి చక్కగా సర్వీసు చేస్తారు. దేశములో చాల చోట్లకు మా ప్రచార వ్యానులలో మా సేల్స్ రెప్రజెంటేటివులు, ఎలెక్ట్రిక్ పనివారు, స్టాకిస్టుల ఉద్యోగులు తిరుగుతున్నారు. మా ఉద్యోగులు ఎల్ & టి స్టార్టర్లు ఉపయోగములో ఉన్న అన్ని చోట్లకు వెడతారు. వారు అక్కడికక్కడే స్టార్టర్లను పరీక్షిస్తారు అవసరమైన రిపేర్లను చేస్తారు. ఇంకా, వారు స్టార్టర్లను సరిగా ఎంచుట, వాటిని అమర్చుట మరియు వాటి నిర్వహణ విషయములలో సాంకేతిక ఎలెక్ట్రిక్ పనివారికి సలహాలు యిస్తారు.

ఏదైనా సహాయము కావలస్తే దయ చేసి ఎల్ & టి స్టాకిస్టును లేక ఎల్ & టి ఆఫీసును సంప్రదించండి.

సాటిలేని సర్వీసుకు మేటియైనది-ఎల్ & టి.

CONTROL POWER WITH L&T Switchgear



స్విచ్‌గియర్ డివిజన్,
లార్సెన్ అండ్ టూబ్రో లిమిటెడ్
పి.బి. బాక్స్ నెం. 8922, బొంబాయి 72. పి.బి. బాక్స్ నెం. 322, న్యూ ఢిల్లీ 1. పి.బి. బాక్స్ నెం. 619, కలకత్తా 16. పోస్ట్ బ్యాగ్ 5247, మద్రాసు 2.

L7/3500

అధికారము పొందిన స్టాకిస్టులు : ★ విజయవాడ : శేఠ్ అండ్ రావ్ ★ సికింద్రాబాద్ : యునైటెడ్ అగ్రో ఇంజనీరింగు(ప్రై.)లిమిటెడ్ ★ అనంతపూరు శ్రీరామ్ మోటారు అండ్ జనరల్ స్టోర్సు ★ రాజమండ్రి : సాయిరాం (ఇండియా)ఇండస్ట్రీస్ ★ విశాఖపట్నం: రేడియో అండ్ ఎలెక్ట్రికల్స్ ★ నెల్లూరు: మేసర్సు ఎస్. యు & కంపెనీ

పశువులు కల్గ

గంటల పంచాంగం

శ్రీ ఆనందనామ సం. ఫాల్గుణ శు. పాడ్యమి :

1975 వ సం. మార్చి 13 గురువారం : గురు : శు. పాడ్యమి : 24.00, పూర్వాభాద్ర: వ. 3.29, వర్జ్యం: రా. 2.09 మొదలు 3.55 వరకు.

1975 వ సం. మార్చి 14 శుక్రవారం శుక్ర. శు. పాడ్యమి : ఉ.7.53, ఉత్తరాభాద్ర: సా. 6.09, వర్జ్యం : లేదు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 – 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ ఆనందనామ సం. ఫాల్గుణ శు. పాడ్యమి
గురువారం

నాగాలాండ్‌లో కొత్త ప్రభుత్వం

నాగాలాండ్‌లో యునైటెడ్ డెమోక్రాటిక్ ఫ్రంట్‌కు చెందిన శ్రీ విజోల్ ప్రభుత్వం పతనమై, నాగా నేషనలిస్టు ఆర్గనైజేషన్‌కు చెందిన శ్రీ జాసోకి ప్రభుత్వం మొన్న అధికారం చేపట్టడం జరిగింది. ఇది ఎవరూ ఊహించని పరిణామం; ఆకస్మికంగా జరిగిన సంఘటన.

యు. డి. ఎఫ్ ప్రభుత్వంపడిపోవడానికిపార్టీమార్పిడులవల్ల మెజారిటీ తగ్గిపోవడమేకారణం అసలు యు. డి. ఎఫ్. కు స్వతః ప్రభుతాన్ని నిర్వహించగల మెజారిటీ ఎప్పుడూ లేదు. కిందటి ఫిబ్రవరిలో జరిగిన సార్వతిక ఎన్నికలలో శాసనసభలోని మొత్తం 60 స్థానాలలో 25 మాత్రమే గెల్చుకోగలిగింది నాగా నేషనలిస్టు ఆర్గనైజేషన్ 23 స్థానాలు గెల్చుకోగా, తతిమ్మా 2 స్థానాలు ఇండిపెండెంట్లకైనప్పటికీ నాయి ఇండిపెండెంట్లలో 9 మంది వచ్చితమతో చేరడంవల్ల నాగా నేషనలిస్టు ఆర్గనైజేషన్‌కు చెందిన కొందరు పార్టీమార్చి తన తోకలవడంవల్ల యు డి ఎఫ్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగింది ఇప్పుడు నప్లయిలమంత్రి టోకిహెూ సేమా సహా పలువురు మంత్రులు, సభాపతి ఉపసభాపతి అంతా ఒక డజను మంది యు. డి. ఎఫ్ వదలి నాగా నేషనలిస్టుసంస్థతో చేరడంవల్ల ప్రభుత్వం పతనం కాక తప్పలేదు.

ఈ పార్టీ మార్పిడులు ఆకస్మికంగా జరిగినట్లు పైకి కన్పిస్తున్నప్పటికి, యు డి ఎఫ్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, ప్రత్యేకంగా అజ్ఞాత నాగా విద్రోహుల పట్ల సానుభూతి ధోరణి గురించి ప్రభుత్వంలో ఉన్నవారికే కొంతకాలంగా అసంతృప్తి ఉంటూనే ఉంది. యు. డి. ఎఫ్. లో పలువురు నాగవిద్రోహులతో సాన్నిహిత్యం కలిగిన వారవడంచేత తన పలుకుబడి ఉపయోగించి నాగ విద్రోహులను శాంతి పథంలోకి తిప్పగలుగుతారని అంతా ఆశించారు అటువంటి ఏమీలేకపోగా నాగ విద్రోహ నాయకులతో భారత ప్రభుత్వం చర్చలు జరిపి వారితో రాజీపడటం మంచిదని యు డి. ఎఫ్ ప్రభుత్వం ప్రతిపాదిస్తూ వచ్చింది. యు. డి. ఎఫ్. ప్రభుత్వాన్ని బలపరచే ఇండిపెండెంట్లెవరికీ యీధోరణి నచ్చలేదు, స్వయంగా దేశం విడిచి వెళ్ళిపోయినఫిజోను రప్పించి రాజీచర్చలు జరపవనవసరంలేదని ఇటీవల టోకెచేసిన ప్రకటన ఇండిపెండెంట్ల వైఖరిఏమిటోతెలుపుతుంది. భారత ప్రభుత్వంకూడా నాగ విద్రోహులతో రాజీకి ఎటువంటి ఆస్కారం లేదని ఇప్పటి పరిస్థితిలో వారితో కఠినంగా వ్యవహరించక తప్పదని స్పష్టంచేసిన సంగతి తెలిసినదే. ఇప్పుడు అధికారం చేపట్టిన నాగా నేషనలిస్టు ఆర్గనైజేషన్ అధికారంలోకి రావడం ఇది కొత్తకాదు. 1963 లో నాగాలాండ్ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డప్పటినుంచి క్రితం ఫిబవరిలో సార్వతిక ఎన్నికలలో ఓడిపోయేవరకు అధికారంలో ఉంది.

నాగా నేషనలిస్టు ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ జాసోకి నాగావిద్రోహుల ఉద్యమానికి వ్యతిరేకి. ఫిజోతో ఆయన ఏనాడో తెగ తెంపులు చేసుకొనడంజరిగింది. నాగ విద్రోహులు సాయుధ తిరుగుబాటు విరమించి, భారత సమాఖ్యలో అంతర్భాగంగా నాగారాష్ట్ర పురోభివృద్ధికితోడ్పడాలన్నది ఆయన విధానం. భారత ప్రభుత్వంకాంక్షిస్తున్నదికూడా ఇదే.

మొత్తం 60 మందిగల శాసనసభలో 37 మంది మద్దతుతో ఏర్పడిన ప్రభుత్వం ఇది కనుక మెజారిటీ విషయంలో ఎట్టి సందేహములేదు. ఈ మెజారిటీ నిలుపుకొంటూ ప్రభుత్వం సుస్థిరంగా కొనసాగగలిగితే, దాని ప్రభావం నాగవిద్రోహులపై తప్పకుండా ఉంటుంది. అయితే ఈ ప్రభుత్వం ఎంతకాలం సుస్థిరంగా ఉంటుందో చెప్పలేము. అంతా ఇండిపెండెంట్లపై ఆధారపడిఉంటుంది.

తృతీయ త్రివర్షీయ అంతర్జాతీయ కళాప్రదర్శనం

వేలూరి రాధాకృష్ణ

1968 లో భారతదేశ లలితకళా ఎకాడమీ అధినేతలకుగట్టి కోరికకలిగింది. జాతీయ కళాప్రదర్శనలతోతృప్తిచెందక అంతర్జాతీయ స్థాయిలో, తమ ఆధ్వర్యాన కళాప్రదర్శనలు జరపాలని నిశ్చయించి, ప్రప్రథమంగా అదే సంవత్సరంలో ఢిల్లీ రవీంద్రభవన్‌లో అంతర్జాతీయ కళాప్రదర్శనాన్ని ఏర్పాటుచేయటం జరిగింది. అయితే ఆ ప్రదర్శనం చాలా నిశిత విమర్శలకు గురి అయి చాలా మంది పేరుగాంచిన భారత చిత్రకారులు అందులో తమచిత్రాలను ఉంచని కారణాన దాదాపు ఒకనెల ప్రదర్శితమయి అంత మొందింది.

లోపాలా ?

ఈ హడావుడి అంతా మాటుమణిగి, మళ్లా తన కార్యకలాపాలను కొనసాగించి, లలిత కళా ఎకాడమీ ఢిల్లీలో రెండవ అంతర్జాతీయ త్రివర్షీయ కళా ప్రదర్శనాన్ని జరిపించింది. ఆ ప్రదర్శన నిర్వహణలోగూడా చాలా లోపాలున్నాయని చాలా మంది విమర్శకులు, చాలా చాలా హడావుడి చెయ్యటం జరిగింది. ఆ తరువాత, ఇది మూడవ త్రివర్షీయ అంతర్జాతీయ కళా ప్రదర్శనం అన్నమాట, జరుపుకోవటం జరిగింది. భారతదేశ రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మదుగారు ఈ నెల 7వ తేదిన రవీంద్ర భవన్‌లో యీ ప్రదర్శనకు ప్రారంభోత్సవం జరిపారు.

ఆ విధంగా నేను పూర్వ స్మృతులను మనస్సులో జ్ఞాపకం తెచ్చుకుంటూ కొంగ్రొత్త అనుభవాలను, యీ ప్రదర్శనాన్ని చూస్తూ పొందాను. క్రిందటి అంతర్జాతీయ ప్రదర్శనానికి టికెట్లు పెట్టారు. ఈ సంవత్సరం ఉచిత ప్రవేశం కలిగించారు అధికారులు ! అయితే చిత్రాల వివరాలను తెలిపే కేటలాగూ ఒకరూపాయిలిమ్మారు! క్రిందటిసారి చిత్రాలను అనేకచోట్ల ప్రదర్శితం చేయడం జరిగింది రవీంద్ర భవన్‌లో చోటులేక. జయపూరు భవనంమొదలగు వాటిలో కూడా అప్పుడు ప్రదర్శించటంతో, చాలాచాలాదూరం పోవాల్సినశ్రమను చూపరులకు తప్పలేదు. ఇప్పుడు, దగ్గరలోనే ఉన్న భవాల్పారు హవుస్‌లో చిత్రప్రదర్శన యేర్పాటు చేయటంతో చూపరులకు దూరం వెళ్లవలసిన శ్రమతప్పింది. అందువల్ల రవీంద్రభవన్‌లోని చిత్రాలనూ భవల్పారు హవుస్‌లోని చిత్రాలను మాటిమాటికి చూడటానికి అవకాశం కలిగింది. రవీంద్రభవన ప్రాంగణాన ప్రత్యేకంగా ఒక "షామియానా" యేర్పాటు చేశారు. విదేశీ కళాకారులు, తమ అనుభవాలను గురించి చెప్పటానికి, వారివారి చిత్రాల రంగుల స్లైడ్లు చూపించటానికి, ప్రశ్నలడిగిన వారికి సమాధానం చెప్పటానికి మంచి అవకాశం కలిగింది.

ఈసారి భారతీయ కళాకారులలో ఒక బృందం ఈ ప్రదర్శనకు వ్యతిరేకంగా ఆందోళన చేయటం జరిగింది. వారి చిత్రాలు అఖిలభారత ఫైన్‌ఆర్ట్స్ సొసైటీ హాలులో ప్రదర్శితం అయినాయి.

బహుమతులు

అమెరికాకు చెందిన మొన్రోస్టీలర్, ఫ్రాన్సుకు చెందిన పాంటన్‌హ్యాన్, మెక్సికోకు చెందిన ఒక్టావియోపాజ్, బెజిల్‌కు చెందిన వాల్టర్‌జనీని, భారతదేశానికి చెందిన వి. ఆర్. అంబేద్‌కర్, బహుమతిప్రదానానికి న్యాయ నిర్ణేతలుగా, వర్తించటం జరిగింది. పింటే అమికంగన్ అనే ఫిల్పండువాసి రచించిన ఆ సెల్ చిత్రం 'లవర్' చిత్రానికీ, హాగ్‌డెయిస్ అనే ఫ్రాన్సువాసి

శ్రీ, శ్రీమతి ఇంద్రధనుస్సు
—జపాన్ చిత్రకారుడు 'తెయో'

వేసిన తైలవర్ణ చిత్రానికీ కొజోమియో అనే జపానీయుని ఆక్రిలిక్ రంగుల చిత్రానికీ, జార్జి బి. స్టివర్ అనే జర్మన్‌వాసి వేసిన చిత్రానికీ, డేవిడ్ వాన్‌పెకోస్ అని వెదర్లాండు వాసి శిల్పానికీ, భారత దేశానికి చెందిన శాంతిదేవి చిత్రించిన చిత్రానికీ స్వర్ణపతకాలు, ఒక్కొక్కానికీ రు. 10,000 ల నగదు బహుమానం ఇవ్వడం జరిగింది.

కొంతమంది అంతర్జాతీయ ఖ్యాతిని పొందిన భారత చిత్రకారులు యిందులో పాల్గొనక పోవటం చింతాజనకం అయింది. శ్రీ రామకుమార్, శ్రీ హుసేన్, గతులాంటి వారు కూడా వారి వారి అమూల్య చిత్రాలను పంపిని ఉంటే యెంతో బాగుండేదనిపించింది. వారి చిత్రాలు యీ ప్రదర్శనలో ఉండివుంటే ప్రదర్శనానికి ఎంతో నిండుతనం వచ్చేది!

కొందరు కళాకారులు:

శ్రీ కిషన్‌ఖన్నా, శ్రీ సంతోష్, శ్రీ బీలెన్‌దే, జదీన్‌దాస్, రామచంద్రన్, విశ్వనాథన్, ప్రఫుల్ల మహాన్తీ, గణేష్‌పైన్, అంబాదాస్, బాల్‌దవ్వా, తయ్యబ్‌మహాన్తీ, జగమోహన్ చోప్రా, భూపేన్‌ఖక్కర్, ఇస్రేన్‌మహమ్మద్, అక్బర్ పదమ్సీ, మహాజన్, జయరామ్ పటేల్, రాజ వేలు, పి. టి. రెడ్డి, యూడగిరిరావు, దొరైసామి, సంతానరాజ, పరమ్‌జీత్ సింహ, కె. జి. సుబ్రహ్మణ్యం, అనుపమ్ సూద్, ఒరిసాహుత్మి చిత్రాలు చాలా ప్రశంసనీయమైనవని గట్టిగా చెప్పగలను. శిల్ప శ్రేణిలో బలదేవసింహక్కట్, రాఘవకనోరియా, నాగ్జీపటేల్, వేద్ నాయర్, జనకిరాన్, సతీశ్ గుజరాల్, దాదియర్‌వాలా, కేవల్ సోనీ, సృష్టించిన శిల్పాలు ప్రశంసనీయమైనవని చెప్పగలను. ఇతర దేశాలలోని కళాకారులు ఆత్యాధునిక శైలిలో రచించిన చిత్రాలూ, మలచిన శిల్పాలూ ఎంతో ముచ్చట గొలుపుతూ వున్నవి. ముఖ్యంగా నాకు నచ్చినవి బాంగ్లాదేశ్‌కు చెందిన చిత్రకారుల చిత్రాలు, జపాన్ దేశానికి చెందిన చిత్రకారుల చిత్రాలు. ముఖ్యంగా 'కొజోమియో' అనే జపానీయుడు చేసిన రంగుల గారడీ— అది నిజంగా గారడీయే అనిపించింది నాకు!

మొత్తం మీద మార్చి 31 దాకా జరుగనున్న యీ మూడవ త్రివర్షీయ అంతర్జాతీయ కళా ప్రదర్శనం, భారత జనాసందుకరము కాగలదని గట్టిగా చెప్పగలను.

సెంట్రల్ బ్యాంకుకు కలకత్తా సంస్థల మోసంపై సి.బి.ఐ. దర్యాప్తు: రాజ్యసభలో సుబ్రహ్మణ్యం వివరణ

న్యూఢిల్లీ, మార్చి 12 : రసాయనాలు రంగుల సర్కస్ జరిపే కొన్ని కలకత్తా సంస్థలు 1973—74లో సెంట్రల్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క బ్రాబోర్న్ రోడ్ బ్రాంచిని సుమారు 51 లక్షల రూపాయిల మేరకు మోసగించినట్లు ఆరోపించబడిందని ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు రాజ్యసభలో తెలియ జేశారు.

ఈ బ్యాంకును మోసగించడం గురించి, ఈ సందర్భంగా బ్యాంకు ఏజెంట్‌ను, మరి కొందరు ఉద్యోగులను సస్పెండ్ చేయడం గురించి శ్రీ జే. పి. మాథుర్ మరి 13మంది సభ్యులు ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి బదులుగా ఆయన పై విషయంతెలిపారు.

సి. బి. ఐ.కి బ్యాంకు ఫిర్యాదు చేసిందని, సి. బి. ఐ. దర్యాప్తు ప్రారంభించిందని ఆర్థిక మంత్రి చెప్పారు. అంతేగాక, సొమ్ము రాబట్టడం కోసం ఈ మోసంతో సంబంధం వున్న 14 సంస్థలపై బ్యాంకు దావాలు వేసిందని, బ్యాంకర్ల రక్షణ పాలసీ క్రింద నష్టం భర్తీకి భీమా సంస్థకు దరఖాస్తు చేసిందని శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు.

1974 ఫిబ్రవరి—మే నెల మధ్యకాలంలో ఈ మోసం తొలిసారిగా బ్యాంకు అంతరంగిక ఆడిటర్ల దృష్టికి వచ్చిందని, శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు. తనికీ శాఖకు చెందిన ఒక సీనియర్ అధికారిని దర్యాప్తు నిమిత్తం బ్యాంకు నియోగించిందని, అప్పుడు ఆ సంస్థల యజమానులు, బ్యాంకుకు చెందిన కొందరు ఉద్యోగుల మధ్య "అలూచీకి గల అవకాశం" వెలుగులోకి వచ్చిందని ఆర్థిక మంత్రి తెలిపారు.

బ్యాంకుకు తాకట్టు పెట్టిన సరకుగా నకిలీ రసాయనాలు నిల్వచేసి, ఆ తర్వాత బ్యాంకు చేత బొంగబిల్లులు డిస్కౌంట్ చేయించుకోడం యిలాంటి మోసాల సందర్భంగా జరుగుతూ ఉంటుందని ఆయన చెప్పారు.

దేశంలోనే పెద్ద బ్యాంకుల జాతీయం జరిగిన తర్వాత యిలాంటి మోసాలెందుకు పెరుగుతున్నాయని శ్రీ మాథుర్ ప్రశ్నించారు.

బ్యాంకింగ్ శాఖను, ఆర్థిక మంత్రిత్వ శాఖను విడగొట్టాలని రిజర్వు బ్యాంకు ప్రతిపాదించిందా అని ఆయన అడిగారు.

మారుతి లిమిటెడ్‌కు పంజాబ్ నేషనల్ బ్యాంకు 1.10 కోట్ల రూపాయిలు, సెంట్రల్ బ్యాంకు మరో 1.5 కోట్ల రూపాయిలు బుణంగా యిచ్చిన మాట నిజమేనా అని కూడా ఆయన ప్రశ్నించారు.

శ్రీ సుబ్రహ్మణ్యం సమాధానమిస్తూ, మారుతి లిమిటెడ్‌కు బుణాల విషయం పూర్తిగా అప్రస్తుతమే గాక, పూర్తిగా తప్పు కూడా నన్నారు.

కలకత్తాలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ ఆఫీసు భవనం 1974 జనవరి 4వ తేదీన దగ్ధమై పోవడానికి దారితీసిన పరిస్థితులను తాము విచారించి తెలుసుకుంటామని శ్రీ సుబ్రహ్మణ్యం హామీయిచ్చారు.

—:o:—

ఎ. గంగాధరరావు

కె. జయచంద్రారెడ్డి

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులుగా నియమింపబడ్డారు

ధాన్యానికి హెచ్చు సేకరణ ధర: శ్రీకామరాజ్ వాదన

తంజావూరు, మార్చి 12 : సంస్థా కాంగ్రెసు నాయకుడు శ్రీకామరాజ్ ఇక్కడ జరిగిన బహిరంగసభలో తమిళనాడుకు ఆహార ధాన్యాల సప్లయి విషయంలో కేంద్రంవైఖరిని విమర్శించారు. కేంద్ర విధానాల ఫలితంగా రాష్ట్ర ప్రజలు అలవాటు లేకపోయినా గోధుమలను విరివిగా తినవలసివస్తున్నదన్నారు.

తగినన్ని బియ్యం కేంద్రం సప్లయి చేయలేప్పుడు, విదేశాలనుంచి దిగుమతులకు ఏర్పాట్లు చేయవచ్చునన్నారు. విదేశాలనుంచి గోధుమలను దిగుమతి చేస్తున్నప్పుడు బియ్యం మాత్రం ఎందుకు దిగుమతి చేయరాదని ప్రశ్నించారు.

తిరుచునాపల్లి విలేకరుల సమావేశంలో శ్రీ కామరాజ్ ప్రసంగిస్తూ ఉత్పత్తిధరలన్నివిధాల పెరిగినందున వడ్లధర క్వింటాలోకరు. 74 ల నుంచి రు. 100 లకు పెంచడం అవసరమన్నారు. సేకరణ ధర ఇంతగా పెంచినా చౌక డిపోలలో బట్వాడా ధరను పెంచవలసిన అవసరం లేదన్నారు.

చౌక డిపోలద్వారా బియ్యం వ్యాపారంలో ప్రభుత్వం హెచ్చులేటులో లాభాలు తీస్తున్నదని, రైతులకు హెచ్చు సేకరణ ధర చెల్లించినా, ప్రభుత్వలాభం రేటును తగ్గించుకొని, ఫుటి రేటుకు బియ్యం సప్లయి కొనసాగించవచ్చునని శ్రీ కామరాజ్ వివరించారు.

షేక్‌తో ఒప్పందంపై భుట్టో నిరసన: భారత ప్రభుత్వం తిరస్కరించే సూచన

న్యూఢిల్లీ, మార్చి 12 షేక్ అబ్దుల్లాతో కేంద్రప్రభుత్వం కుదుర్చుకొన్న ఒప్పందంపట్ల పాకిస్తాన్ తెలిపిన నిరసన భారత ప్రభుత్వం తిరస్కరించగలదని తెలిసింది

ఈ ఒప్పందం పూర్తిగా మన అంతరంగిక వ్యవహారమని, మన అంతరంగిక వ్యవహారాలలో బయటివారు జోక్యాన్ని నిరసించగలమని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి మార్చి 4 న రాజ్యసభలో స్పష్టం చేసి వున్నారు.

షేక్ అబ్దుల్లాతో కుదుర్చుకున్న ఒప్పందం పట్ల నిరసన తెలుపుతూ పాకిస్తాన్ ప్రధాన మంత్రి శ్రీ భుట్టో వ్రాసినలేఖ శ్రీమతి ఇందిరాగాంధికి అందినదని అధికార వర్గాలవారు చెప్పారు. ఈ లేఖ ప్రస్తుతం భారత ప్రభుత్వం పరిశీలనలో వున్నది.

శ్రీ భుట్టో రావల్పిండిలో ఒక పత్రికా గోష్ఠిలో మాటాడుతూ భారత ప్రధానికిరాసిన ఒకనిరసన లేఖ వ్రాశామన్నారు. కాశ్మీర్ వివాదం పరిష్కారానికి సంప్రతింపులు జరపడంకోసం సిమ్లా ఒప్పందంలో తగ ఏర్పాట్లు వున్నాయని శ్రీ భుట్టో అన్నట్లు రేడియో పాకిస్తాన్ తెలిపింది. షేక్‌అబ్దుల్లాకు భారతప్రభుత్వానికి మధ్యకుదిరిన ఒప్పందం సిమ్లా ఒప్పందానికి విరుద్ధమని శ్రీ భుట్టో వాదించారు.

ఈ విషయంలో అవసరమయితే తిరిగిసమితి జోక్యాన్ని కోరేందుకు తమకు వున్నదని కూడా ఆయన బెదిరించారు.

32 యూనివర్సిటీ థియేటర్ల నిర్మాణం: గుజ్రాల్ వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 12: ఈ ఏడాది 32 యూనివర్సిటీ థియేటర్లు నెలకొల్పబడతాయని, ప్రభుత్వ రంగంలోగాని సమిష్టిరంగంలోగాని థియేటర్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వాలను ప్రోత్సహించడం జరుగుతుందని సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ శాఖామంత్రి శ్రీ గుజ్రాల్ నేడు లోక్‌సభలో తెలియజేశారు.

సాంస్కృతిక అభిరుచులను పెంపొందించడం కోసం నిర్మించే చిత్రాల ప్రదర్శనకు యిది తోడ్పడుతుందని ఆయన అన్నారు.

చలనచిత్ర పెట్టుబడి సంస్థచే (ఎస్.ఎఫ్.డి.సి) పెట్టుబడి పెట్టబడి విడుదల కావడంకోసం ఎదురు చూస్తున్న 9 చిత్రాల జాబితానూ ఆయన తెలియజేశారు. ఆ చిత్రాల నిర్మాణానికు ఎస్. ఎఫ్. సి. 25 లక్షల రూపాయలకు పైగా అడ్వాన్సు యిచ్చింది.

బాలకాండం
యామినీల సమ్మేళనాన్ని

17 వ సర్గ

యస్య దేవస్యయద్రూపం
వేషోయశ్చ పరాక్రమః 19
అజాయత సమస్తేన
తస్యతస్య పృథక్ పృథక్
ఏ యే దేవతకు ఏ రూపం, ఏ వేషం, ఏలాటి పరాక్రమం ఉన్నాయో ఆ యా వానర వీరులు ఆ యా రూప వేషాదులతో అలాగే జన్మించారు.
గోలాంగూలీషు చోత్పన్నాః
కించిత్సమ్మత విక్రమాః 20
బుబుక్షుశ్చ తథాజాతా
వానరాః కిన్నరీషు చ
నిడుపైన తోకలు గల వానర జాతికి గోలాంగూలం అని పేరు. ఆ జాతి వేషం ధరించిన దేవకాంతలయందు అలాటి రూపవత్వ సంపద కలవారు పుట్టారు. అలాగే బుక్కరూపం (ఎలుగు గొడ్డు) ధరించిన కిన్నర కాంతలయందు కొందరు పుట్టారు.
దేవా మహర్షి గంధర్వా
స్తార్క్ష్యయక్షా యశస్వినః 21
నాగాః కింపురుషాశ్చైవ
సిద్ధ విద్యాధరోరగాః
బహవోజనయా మాసుః
ప్రాప్తాన్వితత సమ్రాసాః 22
దేవతలు, మహర్షులు, గంధర్వులు, గరుడ జాతులు, యక్షులు, నాగులు, కింపురుషులు, సిద్ధులు, విద్యాధరులు, ఉరగులు—మహాసంతోషముతో శేల సంఖ్యా మీద వానర వీరులను సృష్టించారు.
(రావణాదుల బాధ ఇక తమకు ఉండదనే సంతోషముతో తగిన వీరులను, ఆయా జాతుల దివ్యులు అతి శీఘ్రంగా సృష్టించారు).

|సశేషం|

మాఊరిసమస్య

రాజయ్యపేట కొరత

(10రూ.లుబహుమతిపొందినలేఖ

జనాభా దాదాపు 1000. మాకు పోస్టాఫీసు లేదు.

సి. రఘునాథశర్మ, కేర్ పి. ఎస్. నరసింహారావు (హెచ్. మా), సి. ఎస్. ఇ. స్కూలు, రాజయ్యపేట, ఎ.కంచార్లస్ సబ్ ఆఫీసు, శ్రీకా. జి.

చిత్రపటం
పల్లెందగ్గర ప్రతిజ్ఞ !



ఇద్దరూ ఒకే చేటిలు మీద అన్నం రెండవానికి పళ్లెం పెట్టుకున్నారు. అన్నం ఆరగిస్తూ ఏదో సమస్యను లేవనెత్తినట్లున్నారు.

ఇద్దరికీ ఫుట్ బ్రదర్ సంబంధం ఏమిటోగాని, ఒకరికి సమస్య మాత్రం యిద్దరికీ సంబంధించినది అనిపిస్తుంది. ప్రతిజ్ఞ లాగున్నది.

డైనింగ్ టేబిల్ దగ్గర డిస్కస్ చేసేంత జటిలం ఏమిటబ్బా అని ఎంత ఆలోచించినా సమాధానం చిక్కడంలేదు.

ఇద్దరి మధ్య జరిగిన సంభాషణ సారాంశం తెలియాలంటే సమత ఆర్ట్ వారి "జేబు దొంగ" వర్ణ చిత్రం చూడాల్సిందే.

నిర్మాత కె. చటర్జీ, కథ రాసి నిర్మించిన యీ చిత్రానికి విక్టరీ మధుసూదనరావు దర్శకుడు. పై సన్నివేశంలో శోభన్ నెగ్గారా లేక రావుగోపాలరావు నెగ్గారా? ఏమో మరి.

దినఫలం

13 3-1975 గురువారం
శ. సం. 1896 ఫాల్గుణ మాసం 22

★ మేషం:— లాభం రావలసిన వ్యవహారాల్లో నష్టం రావచ్చును. దైవకార్యాలు నెరవేరతాయి.

వృషభం:— వృత్తి వ్యాపారాలు [illegible] ఉంటాయి. మిత్రుల [illegible].

మిథునం:— అభివృద్ధి వ్యవహారాల్లో [illegible] జరుగుతుంటుంది. ప్రయాణాలు [illegible] తాయి.

కర్కాటకం:— మీ [illegible] అనుకూలత లభిస్తుంది. విద్య వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

సింహం:— మీ ప్రయత్నాలకు అటంకాలు రాగలవు. అనవసరమైన వ్యయం జరుగుతుంది.

కన్య:— ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.

తుల:— వ్యాపారంలో శ్రమమీద అనుకూలత లభించగలదు. దైవకార్యాలు నెరవేరతాయి.

• వృశ్చికం:— మునుముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధిస్తారు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

ధనుస్సు :— అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. బంధు మిత్రులను కల్పుకుంటారు.

మకరం:— వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. సాంఘిక వ్యవహారాలు బాగుంటాయి.

• కుంభం:— ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

మీనం:— అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మహేష్

ప్రతిగ్రామంలోను ఉత్తరాల పెట్టె : ఎస్.డి.శర్మ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 12 : దేశంలో ప్రస్తుతం తపాలా రవాణాబట్టి చూస్తే ప్రతి గ్రామంలోను ఒక ఉత్తరాల పెట్టెను ఏర్పాటు చేయడం అన్నది సమర్థనీయం కాదని కమ్యూనికేషన్స మంత్రి డాక్టర్ శంకర్‌దయాల్‌శర్మ నేడు లోక్‌సభలో తెలియ జేశారు.

కనీసం రోజుకు రెండు ఉత్తరాలయినా వచ్చే గ్రామాల్లో, తపాలా ఆఫీసుకు లేదా ఉత్తరాలపెట్టెను కనీసం మైలు దూరంలో వున్న గ్రామాల్లో మాత్రమే ఉత్తరాలపెటె ఏర్పాటు చేయబడిందని ఆయన అన్నారు.

మేఘాలయ బడ్జెట్

షిల్లాంగ్, మార్చి 12 : 1975—76 సంవత్సరానికి సంబంధించిన మేఘాలయ బడ్జెట్‌ను రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ బి. బి. లింగ్‌డో నేడు రాష్ట్ర శాసన సభకు సమర్పించారు. ఈ బడ్జెట్‌లో 97.99 లక్షల రూపాయిల లోటును చూపించారు. వినోదపు పన్నును పెంచదలచుకున్నట్లు శ్రీ లింగ్‌డో ప్రకటించారు.

సంక్షిప్త వార్తలు

పెనుమాక

మంగళగిరి సమీపంలో గల పెనుమాక గ్రామంలో శ్రీమతి గాదె కాంతమ్మ భర్త నాగిరెడ్డి జ్ఞాపకార్థం స్వంత ఖర్చుతో రు 16 వేలు ఖరీదుచేసే ప్రాథమిక పాఠశాల భవనాన్ని నిర్మాణం చేశారు సమితి అధ్యక్షుడు శ్రీ జి. గంగాధరరెడ్డి ప్రారంభోత్సవంచేశారు. శ్రీ శపుకయ్య వందన సమర్పణ చేశారు

వక్కలగడ్డ

కృష్ణాజిల్లా మొవ్వ పంచాయితీ సమితిలోని వక్కలగడ్డ గ్రామంలో గ్రామీణ రేడియో గోష్ఠికి బి. డి. వో శ్రీ బి వి కృష్ణారావు ప్రారంభోత్సవం జరిపారు

సర్పంచ్ శ్రీ రమణవరపు వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు బి. ఎ. పి ఆర్. వో. శ్రీ ఎన్. నాగేశ్వరరావు, శ్రీ ఎల్ కోటేశ్వరరావు, శ్రీ పి నాగేశ్వరరావు మాట్లాడారు.

పాలకొల్లు

పాలకొల్లు పురపాలక సంఘ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం యిటీవల జరిగింది. ప్రిన్సిపాల్ శ్రీ పి ఎస్ రామచంద్రరావు అధ్యక్షత వహించారు

ప్రధానోపాధ్యాయుడు శ్రీ జి రామచంద్రరావు పాఠశాల నివేదికను సమర్పించారు

మునిసిపల్ కమీషనర్ శ్రీ మబ్బారావు మాట్లాడారు. శ్రీ శిష్ట్లా వెంకటసుబ్బు ఉపన్యసించారు. డా శ్రీమతి ఆర్ పుష్పల్లి బహుమతి ప్రధానం చేశారు శ్రీ రామచంద్రరావు వందన సమర్పణ చేశారు

కుప్పం

పుత్తూరు వాస్తవ్యులు విద్వాన్ శ్రీటి శ్రీనివాసరావుకు కుప్పం ప్రభుత్వ కళాశాల అధ్యాపక సంఘం సన్మానం చేశారు ప్రిన్సిపాల్ సభకు అధ్యక్షత వహించారు

చందన తాంబూలాలు దుశ్శాలువ యిచ్చి సత్కరించారు

వెంకటగిరి

వెంకటగిరి విశ్వోదయ కళాశాల సప్తమ వార్షికోత్సవం, తృతీయ పట్టా ప్రధానోత్సవం యిటీవల జరిగాయి పబ్లిక్‌వర్క్స్ శాఖ కార్యదర్శి శ్రీ ఎం గోపాలకృష్ణన్ సభకు అధ్యక్షత వహించారు

ప్రిన్సిపాల్ శ్రీ వై వి చలపతిరావు వార్షిక నివేదిక సమర్పించారు

నెల్లూరు న్యాయకళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వి. బాలసుబ్రహ్మణ్యం కళాశాల ప్రగతిని ప్రసంశించారు.

శ్రీ బి. వి రెడ్డి అధ్యక్షతి ప్రధానం చేశారు.

శ్రీ బండారు సుబ్బారాయుడు వందన సమర్పణ చేశారు.

జీలకర్రగూడెం

పశ్చిమ గోదావరి జిల్లా జీలకర్రగూడెం మిషన్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం ఇటీవల జరిగింది. శ్రీ కె. వి. సుబ్బారావు అధ్యక్షత వహించారు.

ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఏ. వి. సూర్యనారాయణ వార్షిక నివేదికను సమర్పించారు.

శ్రీ బి. చంద్రరాజు బహూకరించిన బుద్ధ భగవానుని చిత్రపటాన్ని శ్రీ వంగల్ రెడ్డి ఆవిష్కరించారు.

శ్రీయుతులు ఎస్. ఆర్. ఆర్. సుబ్బరాజు సూర్యనారాయణరాజు, డి. ఎస్. రాజు, డా. జె. వెంకటేశ్వరరావు. ఇందుకూరి సత్యనారాయణరాజు ప్రభృతులు ప్రసంగించారు.

డా.

బీహార్ నాయకత్వంపై 20 తర్వాత నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 12 : బీహార్ శాసన సభా కాంగ్రెసు పక్షం నాయకత్వాన్ని మార్చాలన్న కోరికపై తన నిర్ణయాన్ని కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీ బోర్డు నిన్న వాయిదా వేసింది. బోర్డు నిన్న యిక్కడ సమావేశమైంది.

బిహార్‌లో రాజకీయ పరిస్థితిని గురించి చర్చించడం జరిగింది గాని, నిర్ణయమేమీజరగ లేదని సమావేశానంతరం ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీమతి ఎం. చంద్రశేఖర్ ఎగ్రెగా విలేకరులకు తెలియ జేశారు.

కాంగ్రెస్ శాసన సభ ప్రస్తుత సమావేశం మార్చి 20వ తేదీతో ముగుస్తుంది. ఆ తర్వాత నిర్ణయం జరిగే సూచనలు కనపడుతున్నాయి.

మోహన్‌ధారియా వ్యవహారం గురించి గాని, పార్టీలో క్రమశిక్షణను మీరింత కట్టుదిట్టం చేయడం గురించిగాని చర్చ జరగలేదని శ్రీమతి చంద్రశేఖర్ అన్నారు.

శ్రీ ధారియాను బలవంతపు ప్రముఖుల్లో కొందరిపై ఏదో ఒక చర్య తీసుకోవాలని పార్టీలోని ఒక వర్గం కోరుతున్నది. అయితే శ్రీ ధారియాను మంత్రివర్గం నుంచి తొలగించడమే వారిని నిరోధించే చర్యగా ఉపయుక్తం అవుతుందని బోర్డు అభిప్రాయపడుతున్నది.

దేశంలో నలోరా సద్దతి శిబిరాల వల్ల పార్టీ చైతన్యవంతమైందని బోర్డు సంతృప్తి చెందింది.

కాలికట్‌లో యిలాంటి శిబిరం ఏర్పాటుకై ప్రయత్నించడం కోసం తాను అక్కడకు వెళ్లిప్పుడు తనకు అక్కడ కనిపించిన ఉత్సాహాన్ని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బారువా బోర్డుకు ఎరుకు పరిచారు

కర్నూలులో ఇద్దరు డాక్టరుల సస్పెన్షన్: మంత్రి ఆకస్మిక తనిఖీ

కర్నూలు, మార్చి 12 : ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె. రాజమల్లు తలవనితలంపుగా మునిసిపల్ ఆసుపత్రి డిస్పెన్సరీని తనిఖీ చేశారు. అక్కడకు డాక్టరు రాలేదు. ఇద్దరు డాక్టరు కూడా విధి నిర్వహణకు అప్పుడప్పుడే హాజరు కాలేదు. వెంటనే వారిద్దరినీ సస్పెండు చేశారు. దర్యాప్తు జరిగేలోగా నారిస్థానంలో డాక్టర్లను నేయునలసిందిగా జిల్లా వైద్య అధికారికి చెప్పారు.

కింగ్ మార్కెట్‌ను వీధులను కూడా మంత్రి చూచారు.

కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వివిధ శాఖలను మంత్రి తనిఖీ చేశారు. రోగులకు యిచ్చే ఆహారాన్ని రుచిచూచారు. ఆ ఆహారం రుచిగాలేదు. అందరికీ అసుపత్రిలో చికిత్స చేస్తారన్న విశ్వాసం ప్రజలలో కలుగచేయనలసిందిగా డాక్టర్లనుకోరారు.

డాక్టర్లు ప్రజల అదరాభిమానాలను సంపాదించుకోలేకపోతే వైద్యం ప్రజారోగ్యంపై ప్రభుత్వం ఖర్చు పెట్టేదంతా వ్యర్థమవుతుందని శ్రీ రాజమల్లు అన్నారు.

ఎక్సరే ప్లాంటు పనిచేయకపోవడాన్ని గూర్చి వైద్య శాఖ డైరెక్టరుకు వ్రాయవలసిందిగా కోరారు.

కర్నూలు ఆసుపత్రిలో పారిశుద్ధ్యం తమకు సంతృప్తికరంగాలేదని మంత్రి పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ అన్నారు. అంతే స్థాలు జరుగకుండా మూడు ప్రాంతాలలో ఆరుడోసులు పరిపాలనా సౌలభ్యంకోసం ఏర్పాటు చేస్తారు.

ఇంటర్మీడియెట్ బోర్డు కింద డిప్యూటీ సివిల్ సర్జనులుగా 140 మంది డాక్టర్లను ప్రస్తుతానికి నియమిస్తారన్నారు.

నందికొట్కూరు అసుపత్రిలో ప్రసూతి వార్డుకు మంత్రి శ్రీ రాజమల్లు ప్రారంభోత్సవం చేశారు. 6 పడకలుగల ఈ వార్డు నిర్వహణకు రు. 25 వేలు వ్యయం అయింది. ఎ. పుల్లారెడ్డి నిరాడంగా యిచ్చారు.

ప్రతి తాలూకా ఆసుపత్రిలో 30 పడకల వసతి సమకూరుస్తామని ఒక అడ్డాక్టరు కూడా ఉంటుందని మంత్రిఅన్నారు.

శాసన సభ్యుడు శ్రీ పుద్దూరు సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు.

నందికొట్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ సందర్భంగా బహిరంగ సభలో మంత్రి ప్రసంగించారు.

ప్రజలు కొద్దిపాటి విభేదాలను విస్మరించి చిత్తశుద్ధితో వ్యవహరించాలన్నారు. ప్రిన్సిపాల్ శ్రీపుల్లయ్య శర్మ స్వాగతం చెప్పారు. శాసన సభ్యుడు శ్రీ ఎం. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ జి. మల్లిఖార్జునప్పు, శ్రీ సీతారామయ్య ప్రసంగించారు. (స్వ.వి.)

—:o:—

మారేడుమల్లి వద్ద మిరియం తోటలు

హైదరాబాద్, మార్చి 12 : తూర్పు గోదావరిజిల్లాలోని రంపచోడవరంలోగల మారేడుమల్లివద్ద మిరియాలతోటలను వేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన ప్రయోగాలు విజయవంతమయినాయి. అయిదవ ప్రణాళికా కాలంలో ఎనిమిది హెక్టార్ల ప్రాంతంలో మిరియం తోటలను వేసే ఒక పథకాన్ని కేంద్రపథకంగా ఆమోదించే నిమిత్తం భారతప్రభుత్వానికి నివేదించారు. ఈ విషయాన్ని అటవీశాఖ మంత్రి శ్రీ ఇబ్రహీం ఆలీఅన్సారీ నేడు శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

ఇచ్చంపల్లి డాము నిర్మాణానికి మధ్యప్రదేశ్ అభ్యంతరం

—అసెంబ్లీలో మంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి12 : గోదావరి నదిపై ప్రస్తుత స్వరూపంలో ఇచ్చంపల్లి డాము నిర్మాణానికి, మధ్యప్రదేశ్ ప్రభుత్వం అడ్డు చెబుతున్నదని మధ్యతరహా నీటిపారుదల మంత్రి శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తినాయుడు శాసనసభలో చెప్పారు.

శ్రీ మందిపాటి నాగిరెడ్డి (క) ప్రశ్నకు జవాబుగా యీ విషయం చెబుతూ ప్రస్తుత స్వరూపంలో, డాము నిర్మాణం వలన, మధ్యప్రదేశ్‌లో చాలా భాగం భూమి, నివాసస్థలాలు మునిగి పోతాయనీ, భోపాల్ పట్టణం విద్యుత్ కేంద్రం రెండవ దశ పై కూడా దెబ్బ తగులుతుందనీ, ఆ రాష్ట్రం కారణాలు చూపుతున్నదని, మంత్రి అన్నారు.

ఈ విషయం గోదావరి నదీ జలాల ట్రిబ్యునల్ ముందు, పరిశీలనలో వున్నదనీ, మహారాష్ట్ర మధ్యప్రదేశ్‌లకు ఈ ప్రాజెక్టువలన మునిగే ప్రాంతాలను గూర్చి సర్వే చేయమని ట్రిబ్యునల్ ఆంధ్రప్రదేశ్‌ను కోరినదనీ, అందువలన ప్రస్తుతం రాష్ట్రప్రభుత్వం యీ ప్రాజెక్టు విషయమై ఒక నిర్ణయం తీసుకొనలేదనీ కూడా, మంత్రి వివరించారు.

చింతలపాటి బాపిరాజు ధర్మసంస్థ ఉపాధ్యాయుల వినతిపత్రం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 12 : చింతలపాటి బాపిరాజు ధర్మ సంస్థ యాజమాన్యంలో నడిచే పాఠశాలల కళాశాలల ఉపాధ్యాయులు తమ కష్టనష్టాలను యాజమాన్యంవారు అనుసరిస్తున్న అవినీతి అక్రమ విధానాలను వివరిస్తూ ఉపాధ్యాయుల కార్యాచరణ సమితి తరపున ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుకు శాసన సభ్యులకు విజ్ఞప్తి పత్రాలను సమర్పించారు.

ఈ సంస్థ కింద 60 ఉన్నత పాఠశాలలు, అయిదు జూనియర్ కళాశాలలు, మూడు డిగ్రీ కళాశాలలు పనిచేస్తున్నాయి. వీటిలో సుమారు 1500 మంది ఉపాధ్యాయులు అధ్యాపకులు పనిచేస్తున్నారు. నిడదవోలు ఎన్. ఎల్. ఆర్. ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీ పి. నరసింహారావు విజ్ఞప్తి పత్రాన్ని పత్రికలకు అందజేశారు.

గిర్నార్ పర్వతంపై 27 మంది యాత్రీకుల దుర్మరణం

రాజకోట, మార్చి 12 : నిన్న మహాశివరాత్రి పర్వదినాన, గిర్నార్ పర్వతంపై గల భవనాథ్ దేవాలయంలో దేవుని కొలిచేందుకు యాత్రికులు వెడుతూండగా రద్దీలో ఆ పర్వతంపైగల పిట్టగోడ కొంతభాగం కూలి 27 మంది మరణించారు.

గిర్నార్ పర్వతం ఇక్కడకు 100 కిలోమీటర్లదూరంలో వున్నది. నిన్న సాయంత్రం ఎరకు 26 మంది భౌతికదేహాలు దొరికాయని, గాయపడినవారిలో ఒకవ్యక్తి అసుపత్రిలో మరణించాడని వార్తలు వచ్చాయి.

ఈసిట్టగోడ కూలినప్పుడు 100 మందికిపైగా యాత్రికులు లోయ ప్రక్కకు దొర్లిపడ్డారని, కొందరు 60 మీటర్లు దూరంవరకు కూడా దొర్లిపడ్డారని తెలుస్తోంది. చాలామంది వారంతటవారు పైకి ఎక్కివారు ముగ్గురు స్త్రీలు సహా 15 మంది భౌతిక దేహాలను ఇంతవరకు గుర్తించారు. ఆసుపత్రిలో వున్న 10 మందిగా కొందరివిస్థితి ప్రమాదకరంగా వున్నదని తెలుస్తోంది.

శివరాత్రి పర్వదినాన జరిగే ఉత్సవ సందర్భంగా 2 లక్షల మందికి పైగా ప్రజలు గిర్నార్ పర్వతం దిగువ భాగాన గుమిగూడారు. ఈ ప్రమాదం జరుగగానే ప్రత్యేకపు మోటారు అంబులెన్సులు, పోలీసులు, డాక్టర్లు మనుషులను దోచుకెళ్ళారు. దూర్తులు, సాధువులు అందరూ సహాయకార్యక్రమాల్లో పాల్గొన్నారు.

మహర్షి జైన్ దేవాలయాలదుర్ఘటన శ్రేణి విగ్రహం సమీపంలో ఈ ప్రమాదం జరిగిందని బాన్‌భట్‌లోని, డి. జి. జి. శ్రీ మజీజు బిల్డింగ్ బాడీతో చెప్పారు.

—:o:—

పూనాలో బస్సులు ఢీ: 14 మందికి గాయాలు

పూనా, మార్చి 12: ఔటీనగర్ సెంటర్‌లో నేడు ఉదయం పూనా మున్సిపల్ బస్సు, మంగుళూరుకు చెందిన ప్రయివేటు బస్సు ఢీకొనడంలో 14 మంది గాయపడ్డారు అందులో ఇద్దరికి స్వల్పంగా గాయాలుతగిలాయి. ప్రయివేటు బస్సులోని వారు బొంబాయి నుంచి వస్తున్నారని సెంట్రలు మంగుళూరు పోలీసు స్టేషన్ తెలుపుతున్నది.

అమెరికా కొత్త రాయబారి సాక్షిపై, రాష్ట్రపతి ఫక్రుద్దీన్‌కు క్రితం శనివారంనాడు రాయబారిగా తన నియామక పత్రాలను సమర్పిస్తున్న దృశ్యం

పాక్‌కు అమెరికా ఆయుధ సప్లయి ప్రభావం: శ్రీమతి గాంధితో దావూద్ చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 12: పాకిస్తాన్‌కు ఆయుధ సప్లయి పునరుద్ధరణకు అమెరికా తీసుకున్న నిర్ణయంపై ఆఫ్ఘనిస్తాన్ అధ్యక్షుడు మహమ్మద్ దావూద్ నిన్న రెండవ రోజున ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితోను, ఇతర భారతీయ నాయకులతోను చర్చలు కొనసాగించారు.

ఆఫ్ఘనిస్తాన్— పాకిస్తాన్‌ల మధ్య బెడిసి వున్న ప్రస్తుత సంబంధాలను గురించి కూడా ఈ చర్చలలో ప్రస్తావన జరిగిందని, ఆవగాహన పూరిత వాతావరణంలో ఈ చర్చలు జరిగాయని ఆఫ్ఘనిస్తాన్ విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీ మహిద్‌అబ్దుల్లా చెప్పారు.

ప్రధాని శ్రీమతి గాంధి శ్రీ దావూద్ గౌరవార్థం నిన్న చేసిన విందులో ఉభయులు చర్చలు జరిపారు. అంతకు ముందు శ్రీ దావూద్ విదేశాంగమంత్రి శ్రీ చవాన్‌తో 45 నిమిషాల సేపు చర్చలు జరిపారు.

సాయంత్రం శ్రీ దావూద్ రక్షణమంత్రి శ్రీ స్వరన్‌సింగ్‌ను, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ పి. ఎన్. హక్సర్‌ను కలుసుకున్నారు. ఉభయ దేశాలకు చెందిన అధికార బృందాలు కూడా ఆర్థిక, సాంకేతిక సహకారంపై చర్చలు జరిపాయి.

శ్రీ దావూద్‌తో తాను జరిపిన చర్చలలో ఈ ప్రాంతంలో పరిస్థితిని గురించిన సమీక్ష జరిగినట్లు శ్రీ చవాన్ చెప్పారు. పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధ సప్లయి వల్ల కలిగే ప్రభావాన్ని గురించి, భారత — ఆఫ్ఘన్ ఆర్థిక సహకారానికి సంబంధించిన విషయాలను గురించి తాము చర్చలు జరిపినట్లు ఆయన తెలిపారు.

సాయంత్రం శ్రీ చవాన్, ఉభయదేశాల మంత్రులు, సీనియర్ అధికారులు సమావేశానికి అధ్యక్షత వహించారు. ఆఫ్ఘనిస్తాన్‌లో 1400 కిలోమీటర్ల రైల్వే లైను నిర్మాణంలో భారత్‌లోద్వారా సహా ఉభయ దేశాల మధ్య వివిధ రంగాలలో సహకారానికి సంబంధించిన అంశాలపై ఈ సమావేశంలో చర్చలు జరిగాయి.

—:o:—

కర్ణాటక ఆంధ్ర భాషలకు ఏక లిపి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 12 : కర్ణాటక ఆంధ్ర భాషలకు ఏక లిపిని సాధించడానికి గల అవకాశాలను పరిశీలించడానికి ఒక సంఘాన్ని నేశామని, ఈ సందర్భంగా తమ శాఖ కార్యదర్శిని బెంగుళూరు పంపుతున్నామని విద్యాశాఖ మంత్రి శ్రీ ఎం.వి. కృష్ణారావు వెల్లడించారు.

విశ్వసాహితి వారు రవీంద్రభారతిలో ప్రఖ్యాత కన్నడ రచయిత శ్రీ సి. కె. నాగరాజారావు కుమార్తె మధుర గాయని కుమారి మంగళ దంపతులను వారి ఎస్. రావును సన్మానించిన సందర్భంగా మాట్లాడుతూ సమయిక్యతకి దోహదం చేసేవి భాషా సంస్కృతులేనని, భాషలను సన్నిహితంచేయడం అవసరమని అన్నారు.

జాతీయ సమైక్యతకు తోడ్పడుతాయనే భావనతో సాంస్కృతిక సంవత్సరం సందర్భంగా ఈ సన్మాన కార్యక్రమాలు జరుపబడుతున్నాయని ఆంధ్రులకు బహుశ ద్వేషం లేదని ఈ సభ నెల్లడిస్తోందని మంత్రి అన్నారు.

ఇక్కడ జరగనున్న ప్రపంచ తెలుగు మహాసభలను విజయవంతం చేయడానికి అందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

విశ్వసాహితి తరపున ఆయన కుమారి మంగళకు శాలువ, వెయి రూపాయలు సమర్పించి సన్మానించారు.

ఆంధ్రప్రదేశ్ తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఆవుల సాంబశివరావు శ్రీ నాగరాజారావుకు శాలువ, రు. 116లు, వారి భార్యకు శాలువ సమర్పించి వారిని సత్కరించారు.

ఆయన తమ ప్రసంగంలో బెంగుళూరులో జరిగిన ఆరవ అఖిలభారత తెలుగు రచయితల మహాసభలు విజయం కావడానికి మూల కారకులు శ్రీ నాగరాజారావు అన్నారు. అన్ని భాషలను సమ దృష్టితో చూడాలని, రచయిత హృదయాన్ని భావ ఆవున్నత్యాన్ని చూడాలని, ఈ విషయంలో శ్రీ నాగరాజరావు మనకు ఆదర్శమూర్తి అని ఏడారిలో చలివేంద్ర, చీకటిలో వెలుగు దీపం వంటి వారని శ్రీ ఆవుల సాంబశివరావు అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన మంత్రి శ్రీ దేవానందరావు రచయితలను గౌరవించడం మనసును మనం గౌరవించుకోవడమే నన్నారు. కుమారి మంగళ దాదాపు గంటన్నర సేపు జరిపిన లలిత సంగీత కచేరీలో పాల్గొన్న వాయిద్య బృందం వారికి లభించిన పుష్పగుచ్ఛాలను సమర్పించారు.

సన్మానితులు సముచిత సమాధానమిచ్చి కృతజ్ఞతలు నెల్లడించారు.

విశ్వసాహితి వారి పక్షపత్రిక విశ్వ రచనను విశ్వసాహితి సాంస్కృతిక బృందం అధ్యక్షులు శ్రీమతి కృష్ణవేణి సంజీవయ్య విడుదల చేశారు.

ప్రధాన ఉపాధ్యక్షులు శ్రీ పాతుకూచి సాంబశివరావు స్వాగతం చెప్పారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ కె. సుబ్రహ్మణ్యం వందనసమర్పణ చేశారు.

ప్రపంచ తెలుగు మహాసభల కార్యక్రమం వివరాలు: విద్యామంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 12 : ఏప్రిల్ 12వ తేదీనుంచి వారం రోజులపాటు హైదరాబాద్‌లో జరగనున్న ప్రపంచ తెలుగు మహాసభ ఆశుకవి సమావేశంలో ప్రసంగించడానికి రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ అంగీకరించారని, రాష్ట్ర విద్యామంత్రి శ్రీ మండలి వేంకట కృష్ణారావు తెలిపారు.

ఆంధ్రకు చెందిన పార్లమెంట్ సభ్యులు, రాజధానిలోని యితర ఆంధ్ర ప్రముఖుల సమావేశంలో ప్రసంగిస్తూ, మహాసభలను విజయవంతం చేయడానికి తెలుగు మాట్లాడే ప్రజలు తమ పూర్తి సహకారం యివ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మహాసభలను విజయవంతం చేయడానికి ఆంధ్రపార్లమెంట్ సభ్యులు సంపూర్ణమైన మద్దతు నివ్వగలరని పార్లమెంట్ సభ్యుడు శ్రీ పి. వెంకటసుబ్బయ్య హామీ యిచ్చారు.

మహాసభలు ఏర్పాటయ్యే ఎగ్జిబిషన్‌ను దేశీయాంగ మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభిస్తారు.

కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వి. నరసింహారావు తెలుగు భాషపై సదస్సును ప్రారంభిస్తారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కొత్తపల్లి రామయ్య సాంస్కృతికోత్సవాన్ని ప్రారంభిస్తారు.

19 దేశాలకు చెందిన 65 మంది ప్రతినిధులు మహాసభలకు హాజరవుతున్నారు. మహాసభ 40 మంది ప్రతినిధుల ఖర్చు మాత్రమే భరించేట్లు కేంద్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది.

విదేశాలలో ఉంటున్న తెలుగు వారు దీనివల్ల నిరుత్సాహపడతారని, మలేసియాకు చెందిన 15 మంది ప్రతినిధులు, శ్రీలంకకు చెందిన 7 గురు ప్రతినిధులు తమ ప్రయాణ ఖర్చులు తామే భరించి మహాసభకు వస్తున్నారని శ్రీ మండలి వెంకటకృష్ణారావు తెలిపారు.

వీరుగాక దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వెయ్యిమంది ప్రతినిధులు, రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి రెండువేల మంది ప్రతినిధులు, రెండువేలమంది పరిశీలకులు మహాసభకు రాగలరని భావించబడుతున్నది.

"కోణార్క్ శిబిరానికి రష్యా ప్రతినిధుల రాక యాదృచ్ఛికం"

భువనేశ్వర్, మార్చి 12 : కోణార్క్‌లో మార్చి రెండవ తేదీన జరిగిన కాంగ్రెసు కార్యకర్తల శిక్షణ శిబిరంలో సోవియెట్ బృందం సభ్యులు పాల్గొనడంగాని, చర్చలను పరిశీలించడంగాని జరగలేదని, ఒరిస్సా ఆర్థిక మంత్రి శ్రీ బినాయక్ ఆచార్య నేడిక్కడ చెప్పారు.

సోవియెట్ బృందం విహార యాత్రచేస్తూ అనుకోకుండా అక్కడకు వచ్చి "కాస్త్రేసేపు ఉన్న"దని, అందువల్ల దానికి రాజకీయప్రాముఖ్యం అంటగట్టరాదని శ్రీ ఆచార్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఒరిస్సా పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ పల్లా పల్లి చంద్రధూరాయ్ విడిగా మరో ప్రకటనచేస్తూ, శిక్షణా శిబిరానికి సోవియెట్ ప్రతినిధులు వచ్చినందుకు కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు పూరీ జిల్లాకు చెందిన సీనియర్ పార్టీ నాయకులు పి. సి. సి.కి నిరసన తెల్పారని కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలను ఖండించారు. సోవియెట్ బృందం రాక కేవలం యాదృచ్ఛికమని ఆయన తెలిపారు.



మహా శివరాత్రి నాడు విజయవాడలో కృష్ణా నదిలో స్నానం చేస్తున్న పేరిది ప్రజ

ప్రకటన

ప్రైవేటుగా ఆంధ్ర, వెంకటేశ్వర మెట్రిక్, పి.యు.సి., ఇంటర్, బి.ఏ., బి.కాం. ఎం. ఏ., ఎం. కాం. (ఒకే ప్రయత్నములో) స్వాయకండి. ప్రాస్పెక్టస్ రు. 1.50లు. జె మినీ ట్యుటోరియల్స్, ఒంగోలు.

అడ్రసు మార్పు

ప్రస్తుతం హైదరాబాద్, ఫీల్‌ఖానా వద్దగల హెడ్ ఆఫీసువారి యాజమాన్యంలోనున్న ఆజంతా బ్రాస్పోర్టు బ్రాంచి ఆఫీసు బస్టాండు నుండి బోధన్ పోలీస్ స్టేషన్ దగ్గరకు మార్చబడినది.

దక్షిణ మధ్య రైల్వే

బహిరంగ ప్రకటన

మూడెర్ల స్టేషన్ వద్ద ప్లాట్‌ఫారము స్టాలు కాంట్రాక్టు యిచ్చుటకు అనుభవం గల హోటలు యజమానులు, ప్రసిద్ధి చెందిన కేటరింగు ఫారములు, వెండర్లు రిజిస్టర్డు కోఆపరేటివ్ సొసైటీ, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సమితులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. నీరు, విద్యుచ్ఛక్తి పార్టీలు కాక సంవత్సరమునకు లైసెన్సు ఫీజు రు. 439. కాంట్రాక్టు కాలములో ఆరు నెలల తరువాత రివిజన్ చేయుటకు వీలుగా ఈ క్రింది సంతకదారునికి 20.3.75 తేదీన సాయంత్రం 5 గం. లోగా చేరవలెను.

కాంట్రాక్టు నియమములు, షరతులకు సంబంధించిన పూర్తి వివరములు ఈ క్రింది సంతకపుదారుని నుండి పొందవచ్చును.

విజయవాడ 28—2—75

డివిజినల్ సూపరింటెండెంట్, (కమ్మర్షియల్)

Pu. 391 / 74—75.

అధిక గుణవంతం అధిక ఆనందం

గోల్డెన్ టొబాకో వారి తయారు పనామా ఫిల్టర్ కింగ్స్

PANAMA FILTER KINGS

GT(PFK)-12 TEL

VOLTAS

పుష్కలమైన శక్తి పుష్కలమైన పంటలు!

మోటా ఎలెక్ట్రిక్ పంప్‌సెట్‌తో

మోటా ఎలెక్ట్రిక్ పంప్‌సెట్టు మీ పొలమునకై ప్రత్యేకముగా తయారుచేయబడినది. అది మీ పొలమునకు ఎంత నీరుకావాలన్నా లేదనకుండా యిస్తుంది. మీరు కావాలన్నప్పుడు, ఎక్కడ కావాలంటే అక్కడ. అది ఎంతో బాగుగా, ఎన్నో గంటల కాలము పనిచేసేలా తయారుచేయబడినది. అది ఎంతో దిట్టముగా ఉంటుంది. ఢక్కా ముక్కీలకు తట్టుకొంటుంది. అది పూర్తిగా మూయబడిన, ఫాన్‌తో చల్లగా చేయబడే ఎలెక్ట్రిక్ మోటార్ డ్రైవ్—టియుఎఫ్‌ఎ కలది. ఎడతెగక నీటిని సరఫరాచేసి ఎంత నీరు తూములనైనా తడుపుతుంది.

అది నిమిషమునకు 451 నుండి 3825 లీటర్ల నీటిని సరఫరా చేయగలదు. నడుపుటలో ఎంతో పొదుపైనది.

మోటా మోనోబ్లాక్ పంప్ సెట్లు కూడ లభిస్తున్నాయి.

వాల్టాస్‌వారి మరియు వారి దేశమంతటాగల డీలర్ల నమ్మకమైన అమ్మకపు తరువాత సర్వీసు లభిస్తుంది.

ఎగుమతి దిగుమతిదారు: వాల్టాస్ లిమిటెడ్, అగ్రో—ఇంజినీరియల్ ప్రొడక్ట్స్ డివిజన్ బొంబాయి 400 033 . కలకత్తా . మద్రాసు . న్యూ ఢిల్లీ . బెంగుళూరు . లక్నో . పాట్నా అహ్మదాబాదు . సికింద్రాబాదు గార్బిన్ . భోపాల్ . రైపూర్ . జంషెడ్‌పూర్.



వాల్టాస్—పుష్కలమైన, నాణ్యమైన పంటలు పండించుకొనుటలో వ్యవసాయదారులకు సహాయపడుతోంది.

డీలర్లు:— ఆటో డీజల్ వర్క్స్, తాడేపల్లిగూడెం; శ్రీ గోపాల్ ఆటోసర్వీసెస్, వల్లభాయిపేట, కాకినాడ-1 గారపాటి గారేజ్(1959) గాంధినగర్, విజయవాడ-3. బాలాజీ ఎజెన్సీస్ అండ్ ఇండస్ట్రీస్, స్టేషన్‌పావుపేట,నెల్లూరు 2: మాధురి మోటార్స్ బి—1—59/60, జకీర్‌బాగ్, హైదరాబాద్-1; మాగంటి మోటార్స్, ట్రాక్టర్ డివిజన్, మంగళగిరిరోడ్, గుంటూరు శ్రీ శాంతి ట్రేడింగ్ కంపెనీ, బస్ స్టాండు సమీపంలో, కర్నూలు. సుపేష్ ఇంజినీరింగ్ కంపెనీ, మెయిన్ రోడ్, ఆదోని రాజ్యలక్ష్మి ట్రేడర్స్, దేవి రోడ్, నిజామాబాద్.

వెండి, బంగారం ధరలు

మార్చి 12:

హైదరాబాదు మార్కెట్

వెండి 1 కిలో	రు.	1050.00
10 గ్రా.	రు.	11.00

రేపే విడుదల

ఉదయంఆటతోప్రారంభం

విజయవాడ	-	జైహింద్ టాకీస్
గుంటూరు	-	నాజ్ అప్సర
నెల్లూరు	-	శ్రీరామ్ థియేటర్ (ఎ.సి)
తెనాలి	-	రాజ్యం పిక్చర్ ప్యాలెస్
భీమవరం	-	స్వామిజి టాకీస్
మచిలీపట్నం	-	మినర్వా టాకీస్
రాజమండ్రి	-	వెంకటనాగదేవి పిక్చర్ ప్యాలెస్
కాకినాడ	-	లక్ష్మీ టాకీస్
ఒంగోలు	-	వెంకటేశ్వర టాకీస్
విజయనగరం	-	అలంకార్ థియేటర్
విశాఖపట్నం	-	లీలామహల్
అనకాపల్లి	-	రామకృష్ణా పిక్చర్ప్యాలెస్
శ్రీకాకుళం	-	రామకృష్ణా థియేటర్
తాడేపల్లిగూడెం	-	ప్రభాత్ టాకీస్
పాలకొల్లు	-	రత్నం థియేటర్
హైదరాబాద్	-	ప్రభాత్ టాకీస్
హైదరాబాద్	-	రీగల్
సికిందరాబాద్	-	అంజలి
వరంగల్	-	కాకతీయ పిక్చర్ ప్యాలెస్
ఖమ్మం	-	అంబె పిక్చర్ ప్యాలెస్
కడప	-	బాలాజి టాకీస్
కర్నూలు	-	నారంగ్
బళ్ళారి	-	ప్రభాత్
తిరుపతి	-	వెంకటేశ్వర
గుంతకల్	-	క్రౌన్

అతిత్వరలో

గుడివాడ	-	వెంకటేశ్వర థియేటర్

శ్రీవిఠల్ ప్రొడక్షన్స్ వారి

ఆడదాని అదృష్టం

నిర్మాత బి.విఠలాచార్య దర్శకత్వం జి.వి.ఆర్.శేషగిరిరావు

ఆంధ్రవిజయ కంబైన్స్

నైజాం: విజయానురాగ్ పిక్చర్స్

ఫీచర్: శ్రీబలరామపిక్చర్స్

అత్తూరు విజయనిర్మలపిక్చర్స్

ప్రేమతో ఉపహారమిచ్చు



విశాఖపట్నం-శ్రీకాళహస్తి-శ్రీలక్ష్మీనరసింహా పిక్చర్స్ * కొత్తవలస.

రేపే విడుదల!

విజయవాడ-శ్రీకనకదుర్గ A/c
వైజాగ్ : గీత్ A/c
గుంటూరు : శ్రీవిజయలక్ష్మి
నెల్లూరు : శ్రీవెంకటేశ్వర

సంగీతం నినాదం మేళవించిన-
బంగారంలోంటి చిత్రం!

మనియాకా చేలా!

శ్రీబాలాజీ చిత్రకళ సంగీతం
మోహన్‌బాబు లక్ష్మీకాంత్ ప్యారేలాల్
వెంకటేశ్వరరావు
ఆరతీముఖర్జీ

రేపే విడుదల!

విజయవాడ-శ్రీకనకదుర్గ A/c
వైజాగ్ : సంగీత్ A/c
గుంటూరు : రంగమహల్
కాకినాడ : భియస్టార్ A/c
దేవానంద్, జీనత్ అమన్, బిందు
అమర్‌జిత్ నటించిన...

ప్రేమశాస్త్ర

అడ్వెంచరర్

బి.ఆర్.ఇషారా
అసోసియేట్ డైరెక్టర్

శ్రీవెంకటరమణ
పిక్చర్స్ రిలీజ్



రేడియో ట్రైనింగు

రేడియో, ఫోటోగ్రఫీ మున్నగు శాఖలందు ఉచిత ధోజన వసతులతో కూడిన 3 మాసముల శిక్షణ నిమిత్తము లక్ష 1కు, MOతో వ్రాయండి. B.T & T.T(Govt.Regd)College, Guntur-4

అమ్మబడును

అన్ని రకములైన మరియు సైజులలో మిమియోగ్రాఫు, ప్రింటింగ్ ప్రెస్, సామిగ్రుల యంత్రములు అభించును. వెంటనే సరఫరా ఇవ్వబడును. వాయిదాల కొనుగోలు పద్ధతి కూడ గలదు. MODI, 28 / E Post Office Street, Madras-1.

ఏజంట్లు కావలెను

జనత్‌నగర్, సిరిసిల్లా, వరంగల్, మెట్టుపల్లి, జగత్యాల, సిద్దిపేట, విజయవాడలలో ట్రాన్సు పోర్టు వ్యాపారం ఉచితమైన కమీషన్ పద్ధతి మీద చురుకులకు అనుభవము, లేకపోగల వ్యక్తులు కావలయును.

దరఖాస్తు చేయండి:
అజంతా ట్రాన్సుపోర్టు,
ఫీల్ ఖానా,
హైదరాబాద్—12.

మూడు సంవత్సరములు గ్యారంటి స్విచ్చెస్

ANCHOR

ANCHOR INDUSTRIES
Bombay-400 002

సుందరం A/c మద్రాసు

రోజు మ. 3, సా. 6.30, రా. 10 గం.కు

ప్రశంసనీయమైన నటనతో శోభన్‌బాబును, ఒకరిని మించి మరియొకరు పోటీపడిన శారద, లక్ష్మీల నటనను తప్పక చూడండి.

"దేవుడు చేసిన పెళ్లి"

(ఈస్ట్‌మన్ కలర్)

It is a Film Classics, Madras-86 Release.

యువరానర్!

ఐదురూపాయలుపెట్టినా
పసిపాపకు పాలడబ్బా
దొరకని యీదేశంలో.
ఆడదాని జీవితాన్ని
అర్ధరూపాయికి దిగజార్చిన
ఈ సంఘంలో
భైరవమార్కులాంటి
పెద్దమనుషులుచేసే
ఘాతుకాలు ఆలోచిస్తే
గుండెలు తరుక్కుపోతాయ్...
చూడండి!

చిన్నాటికలలు





మార్చి 15న వస్తున్నాడు!
సూపర్‌స్టార్ రాజేష్‌ఖన్నా!

హోష్ పేకల్

సంగీతం R.D.బర్మన్
రాజశ్రీ పిక్చర్స్ వారి

317 వ రోజు

హైదరాబాద్: స్వామిటాకీస్‌లో...

కృష్ణ సమర్పణలో పద్మాలయా పిక్చర్స్

అల్లూరి సీతారామరాజు

గీతరచయిత: ఉప్పులూరి

నిర్మాత: జి.హనుమంతరావు దర్శకత్వం: చిరంజీవి రామచంద్రరావు

దర్శకత్వం: జి.ఆదిశేషగిరిరావు

టి.వి.యస్. ఇంటర్‌నేషనల్ మూవీస్



వ, వారం

రాజ్యంలో రాబందులు

నిర్మాత: కేతలత్రినాథరావు స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: కె.యస్.ప్రసాద్

సంగీతం: సత్యం సినిమాటోగ్రఫీ: ఆఫ్ ఫొటోగ్రఫీ పి.దేవరాజ్ W.A.C.A.,

సాతన్ డిస్ట్రిబ్యూటర్స్: సుజాత పిక్చర్స్
అంధ్ర: విశ్వశాంతి, నైజాం: వర్మా పిక్చర్స్
ఫీచర్: విజయలక్ష్మీ మూవీస్, మైసూరు: సుధా చిత్ర

DEVI

14-3-75 నుండి ఖమ్మం మెట్టు .... శ్రీనివాసలో

నారదుడు ఏం చేశాడు?... తర్వాత ఏం జరిగింది?...

VEEKAY

నిర్మాత: సి.హెచ్.ప్రకాశరావు
దర్శకత్వం: సి.యస్.రావు B.A.(Hons)

వీనస్ మహిజా పిక్చర్స్

యశోద కృష్ణ

ఈస్ట్‌మన్ కలర్

5 వ, వారం

నవయుగ

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor S. Radhakrishna, Vijayawada Phones 75667 & 75226.